

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 10 నవంబరు 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 260






# జెసిబి జగన్‌రెడ్డి

## ఇప్పటం బాధితులకు యువనేత లోకేష్ అండ





4,6



9

రైతుల పేరెత్తే అర్హత

## జగన్ రెడ్డికి లేదు

◆ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



10

అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు

## తప్పు చేయలేదని తేలింది

◆ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



11

రాష్ట్రాన్ని రెడ్ల రాజ్యంగా

## మార్చిన జగన్‌రెడ్డి

◆ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్

# మహాపురుషుడి మైలురాళ్లు



## అరంగేట్రం

18వ ఏట విశ్వనాథ సత్యనారాయణగారు రాసిన 'రాచమల్లుని దౌత్యం' అనే నాటికలో స్త్రీ పాత్ర వేయటం ద్వారా నట ప్రస్థానం ప్రారంభించారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ




### కర్నూలులో ఐఐఐటీడీయం

తమిళనాడులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్‌కు 151 ఎకరాలు కేటాయించి 2018లో కర్నూలు రప్పించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


దేశ సమైక్యతే
మా సిద్ధాంతం.
మా రాష్ట్రాభివృద్ధి,
మా దేశాభివృద్ధి
మా లక్ష్యం.
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : మసీదు నిర్మాణానికి సాయం
125
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
రంజాన్ సమయంలో కూడా రంగులకు సైతం నిధులు విడుదల చేయలేదు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# జెసిబికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి!

- ప్యాలెస్ కూల్చి ఫ్లైఓవర్ వేస్తామంటే మీ పరిస్థితి ఏమిటి?
- కులాలను బట్టి కూల్చివేతలేంటి జగన్ రెడ్డీ?
- కూల్చివేతల ప్రభుత్వం కూలిపోవడం ఖాయం
- విధ్వంకాండతో పెద్ద సైకో, చిన్న సైకోల రాక్షసానందం
- కూల్చివేతల కోసమే సొంతంగా జెసిబి కొన్న ఆర్కే
- ఇప్పటం గ్రామస్థుల పోరాటానికి అండగా నిలుస్తాం
- తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఏపీలో జేసీబీ పాలన నడుస్తోంది... జెసిబికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి... విధ్వంసమే ఎజెండాగా ఆయన పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం ఇప్పటంలో ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో కక్షపూరితంగా కూల్చిన ఇళ్లను బుధవారం పరిశీలించిన లోకేష్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జగన్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని అన్నారు. సొంత నియోజకవర్గం పులివెందులలో బస్ స్టాండ్ కూడా నిర్మించలేని జగన్ రెడ్డికి కూల్చే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పెద్ద సైకో... మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే చిన్న సైకో అని అన్నారు. రోడ్లు వేస్తేనో, పేదలకు ఇళ్ళు కడితేనో, ఉద్యోగాలు ఇస్తేనో నాయకుడికి ఆనందం వస్తుంది. పెద్ద సైకో.. చిన్న సైకోలకు అలా కాదు.. విధ్వంసం... పేదల ఇళ్ళు కూలిస్తేనో, టిడిపి నాయకుల ఇళ్ళు కూలిస్తేనో వీళ్లకు ఆనందం వస్తుందని అన్నారు. పేదల ఇళ్ళు జేసీబీతో కూల్చే వీడియోలు టివిలో చూసి ఆనందించేవారిని సైకోలుకాక మరేమంటారని ప్రశ్నించారు. ఇప్పటంలో లోకేష్ విలేకరులతో ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## ప్రజావేదికతో జెసిబి పాలనకు శ్రీకారం

ప్రజా వేదిక కూల్చడం తో జగన్ రెడ్డి జేసీబీ పాలన మొదలుపెట్టాడు. టిడిపి సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు గారి ఇంటి గోడ కూల్చారు, సబ్బం హరి గారి ఇంటి గోడ కూల్చారు, గీతం యూనివర్సిటీ గోడ కూల్చారు. రోడ్డు కి అడ్డంగా గోడలు కట్టడం, ప్రతిపక్ష నాయకుల పంట తగలబెట్టడం, ప్రతిపక్ష నాయకుల ఇళ్ళు కూల్చడం వీళ్లకు ఫ్యాషన్ గా మారిపోయింది. పెద్ద సైకో జగన్ రెడ్డి మూడున్నర ఏళ్ల పాలనలో మొత్తం రాష్ట్రాన్నే కూల్చేసాడు. చిన్న సైకో ఆళ్ల రామకృష్ణా రెడ్డి మూడున్నర ఏళ్లలో మంగళగిరి ని కూల్చేసాడు. మంగళగిరిని డిస్ట్రక్షన్ క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చేసారు.

## కూల్చివేతల కోసమే సొంతగా జెసిబి!

పేదల ఇళ్ళు కూల్చడానికి ఎమ్మెల్యే ఆర్కే ఏకంగా సొంత జేసీబీ కొన్నాడు. ఆత్మకూరు-72 ఇళ్ళు, పేరుకలపూడి-16 ఇళ్ళు, షాపులు, పెదవడ్లపూడి-50 ఇళ్ళు, షాపులు, అమరారెడ్డి కాలనీ-300 ఇళ్ళు, నూతక్కి-15 ఇళ్ళు, ప్రకాష్ నగర్, డోలాస్ నగర్-30షాపులు, 20 ఇళ్ళు, నులకపేట-3షాపులు ఇలా అన్ని చోట్లా వందల సంఖ్యలో పేదల ఇళ్ళు కూల్చారు. కురగల్లు-250 ఇళ్ళకు , నిడమర్రు-50 ఇళ్ళకు నోటీసులు ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇంటి పక్కన పేదల ఇళ్ళు ఉండటానికి వీలు లేదట. జగన్ రెడ్డి గారి ప్యాలస్ పక్కన పేదల ఇళ్ళు ఉండటానికి వీలు లేదు... ప్యాలస్ అందం పోతుంది అని పేదల ఇళ్ళు కూల్చేసిన దుర్మార్గులు వీళ్లు. అన్ని చోట్లా ఇళ్ల కూల్చివేతలకు వ్యతిరేకంగా టిడిపి పోరాటం చేసింది. న్యాయపోరాటంతో కొన్ని చోట్ల కూల్చివేతలు అడ్డుకోగలిగాం.

## పేర్లు మార్చడానికి సిగ్గుగాలేదా?

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చినప్పుడు కూడా నేను ఒక్కటే చెప్పా...జగన్ రెడ్డి కట్టింది ఏదైనా ఉంటే వైఎస్ గారి పేరు పెట్టుకోవచ్చు మాకు ఏ అభ్యంతరం లేదు. కానీ అసలు మీకు సంబంధం లేని వాటికి పేర్లు ఎలా మారుస్తారు సిగ్గుగాలేదా? ఇప్పటంలో కమ్యూనిటీ హాలును టిడిపి అధికారంలోకి మరింత అభివృద్ధి చేస్తాం. ఇక్కడకి ప్రజల ఆకాంక్ష మేరకు శ్రీకృష్ణదేవరాయ పేరు పెడతాం. చెరువు తవ్వి 3 కోట్ల రూపాయిలు కొట్టేసిన వైసీపీ నాయకుల్ని చిప్పకూడు తినేలా చేస్తాం. అక్రమాలను బయట పెట్టిన వారిపై అక్రమ కేసులు బనాయించారు. ప్రభుత్వం మారిన వేంటనే అక్రమ కేసులు పెట్టిన అధికారుల పై చర్యలు తీసుకుంటాం. అక్రమంగా చెరువులో తవ్విన మట్టిని గ్రామంలో రైతులకు ఒక్క ట్రాక్టర్ కూడా ఇవ్వకపోగా, కేవలం ఒక సామాజిక వర్గం వారి పొలాలకు మాత్రమే రోడ్లు వేసుకునేందుకు వాడుకోవడం దారుణం. ఇప్పటం గ్రామస్తుల పోరాటానికి టిడిపి అండగా ఉంటుంది.

## కులాలను బట్టి కూల్చివేతలా?

కులాలు చూసి ఇళ్ళు కూల్చేసే దుర్మార్గులు వీళ్లు. లోకేష్ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తాడు అని ఎమ్మెల్యే ఆర్కే ఆరోపణలు చేశాడు...ఇప్పుడు మంగళగిరి లో పేదల పొట్ట కొడుతూ ఇళ్లు కూల్చివేస్తున్నది ఎమ్మెల్యే ఆర్కే కాదా? టిడిపి గెలిచిన తరువాత తాడేపల్లి ప్యాలస్ మీద నుంచి ఫ్లై ఓవర్ వేస్తామని కూల్చేస్తే జగన్ పరిస్థితి ఏమిటో ఆలోచించు కోవాలి. జగన్ రెడ్డి పడగొడితే... మేము నిలబెడతాం. పెద్ద సైకో.. చిన్న సైకో లను ప్రజలే కూల్చేస్తారు. పేదల ఇళ్ళు కూల్చిన జగన్ రెడ్డి కూలిపోతారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావడం ఖాయమని లోకేష్ పేర్కొన్నారు.

## రాజకీయకక్షతోనే ఇప్పటంలో కూల్చివేతలు

ఇప్పటంలో జరిగింది మరీ అన్యాయం. కేవలం రాజకీయ కక్షతోనే ఇక్కడ ఇళ్ళు కూల్చేసారు. రోడ్డు మీద గుంతలు పూడ్చలేని చెత్త ప్రభుత్వం రోడ్డు విస్తరణ అంటూ ఇళ్ళు కొట్టేయడం విడ్డూరంగా ఉంది. దేశంలోనే అత్యంత చెత్త రోడ్లు ఉన్నది ఏపీలోనే...ఒక్క గుంత పూడ్చలేదు...ఒక్క కొత్త రోడ్డు వెయ్యలేదు. కానీ ఇప్పటంలో రోడ్డు విస్తరణ చేస్తామంటూ ఇళ్ళు కూల్చేసారు. ఇప్పటం ఒక చిన్న గ్రామం...ఊరి బయట కేవలం 20 అడుగుల రోడ్డు మాత్రమే ఉంది.

కనీసం బస్సు సౌకర్యం కూడా లేని ఊరి రోడ్డుని 120 అడుగులు వెడల్పు చెయ్యడానికి కారణం కేవలం రాజకీయ కక్షసాధింపే. రాష్ట్రంలో ఎక్కడా లేని రోడ్డు విస్తరణ ఇప్పటంలోనే ఎందుకు జరిగింది? జనసేన సభకి భూములు ఇవ్వడం తప్పా? వైసిపి తప్ప ఇతర పార్టీలు సభలు నిర్వహించుకోకూడదా? జనసేన సభకి భూములు ఇచ్చారని, పోయిన ఎన్నికల్లో ఈ గ్రామంలో టిడిపి కి మెజారిటీ వచ్చిందనే కోపంతోనే ఇళ్లను కూల్చేసారు. గ్రామస్తులు సొంత డబ్బుతో కట్టుకున్న శ్రీకృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్ కి వైసిపి రంగులువేసి వైఎస్ పేరుపెడతారా?



# పనితీరు మెరుగుపర్చుకోని చోట్ల... కఠిన నిర్ణయాలు తప్పవు!

- జగన్ రెడ్డి తీరుతో పులివెందులకు చెడ్డపేరు
- విద్వేష రాజకీయాలతో నైతికంగా పతనం
- అన్నివర్గాల్లో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత
- సమీక్షల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు
- 126 నియోజకవర్గాల్లో మగిసిన సమీక్ష

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 9: పార్టీ అధిష్టానం ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా నేతల పనితీరు మెరుగుపరుచుకోకపోతే, దానికి అనుగుణంగానే తమనిర్ణయాలు ఉంటాయని టిడిపిఅధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. నియోజకవర్గ సమీక్షల తర్వాత కూడా కొందరు నేతలు యాక్టివ్ కాలేదని తన దృష్టికి వచ్చిందని, అటువంటి నేతల విషయంలో త్వరలో కఠిన నిర్ణయాలు ఉంటాయని చంద్రబాబు స్పష్టంచేశారు. గత రెండురోజులుగా పులివెందుల, వెంకటగిరి, నూజివీడు, తుని, పాడేరు, పాలకొండ నియోజకవర్గా లపై అధినేత సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 126 నియోజక వర్గాల ఇంచార్జ్‌లతో సమీక్షలు ముగిశాయి. జగన్‌రెడ్డి తీరుతో తనను ఎన్నుకున్న పులివెందులకూ చెడ్డపేరు వస్తోందని,ముఖ్యమంత్రి నైతికంగా పతనం అయ్యాడు. ఆయనకు ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్స్ చివరిచాన్స్‌గా మిగిలిపోతుందని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్‌ల ముఖాముఖి భేటీ సందర్భంగా బుధవారం పాలకొండ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ, తుని ఇన్‌చార్జి యనమల కృష్ణుడు, పాడేరు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరిలతో సమావేశమయ్యారు. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో సొంత నియోజకవర్గ ప్రజల నుంచి కూడా వ్యతిరేకత తెచ్చుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. వివేకా హత్యపై సమాధానం చెప్పలేక, విద్వేష రాజకీయాల కారణంగా ముఖ్యమంత్రి నైతికంగా పతనం అయ్యాడని తెలిపారు. బాబాయ్ హత్యకేసులో స్వయంగా ముఖ్యమంత్రి దోషులను కాపాడడం స్థానిక ప్రజలకు కూడా మింగుడుపడడం లేదని అన్నారు. అన్ని వర్గాల్లో వైసిపిప్రభుత్వంపై పూర్తివ్యతిరేకత ఉందని,ఈ పరిస్థితిని రాజకీయంగానియోజకవర్గ ఇన్చార్జిలు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. ప్రజాసమ స్యలపై పోరాటం,పార్టీ కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రజలకు మరింత చేరువకావాలని అన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ కమిటీలు,మెంబర్‌షిప్,పార్టీ కార్యక్రమాల నిర్వహణపైనా నేతలతో అధినేత సమీక్షలు జరి పారు. గ్రామస్థాయి వరకు గ్రూపులు అనే అంశమే ఉండకూడదని.. ఇంచార్జ్‌లు అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. ఇంచార్జ్‌లతో రివ్యూల అనంతరం వారి పనితీరులో మార్పు వచ్చిందా లేదా అనే అంశం పైనా సమాచారం తెప్పించుకుంటున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# టిడిపిలో చేరిన ఆచంట దళితులు

అమరావతి(అమరావతి), నవంబర్ 9: రాష్ట్రంలో ప్రజావేదికతో ప్రారంభమైన విధ్వంసం రాష్ట్రం అంతటా విస్తరించిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. పవన్ కళ్యాణ్ సభ నిర్వహణకు స్థలం ఇచ్చారని ఇప్పటంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు కూల్చేశారని చంద్రబాబు ఆరోపించారు. విశాఖలోనూ పేదల ఇళ్లు కూల్చేశారని, ఇది పేద వాళ్ల జీవితాలను కూల్చే ప్రభుత్వం అని చంద్రబాబు మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆచంట నియోజకవర్గానికి చెందిన దళితనేత చిర్రా బాలాజీ బుధవారం తన అనుచరులతో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. దళితులకు సంబంధించి టీడీపీ హయాంలో అమలుచేసిన 25 కార్యక్రమాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని చంద్రబాబు అన్నారు. వైసిపికి వ్యతిరేకంగా పోరాడటానికి అన్ని వర్గాలు సమాయత్తం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తలపై తుపాకీ పెట్టి ప్రజల ఆస్తులు వైసిపి నేతలు కొట్టేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.





# కళ్లెదుటే మా బతుకులను కూల్చేశారు

- ఎమ్మెల్యే ఆర్కే మాటలు నమ్మి మోసపోయాం • కాస్త సమయం ఇవ్వాలని కోరినా కనికరించలేదు
- యువనేత లోకేష్ ఎదుట ఇప్పటం బాధితుల ఆవేదన • ధైర్యంగా ఉండండి... అండగా ఉంటానని భరోసా

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మంగళగిరి)



రాజకీయ కక్షసాధింపుతో ఇటీవల ఇప్పటం గ్రామంలో ఇళ్ల కూల్చివేతతో రోడ్డున పడిన బాధితులను టిడిపి యువనేత లోకేష్ బుధవారం పరామర్శించారు. బాధితులతో మాట్లాడి ఇళ్ళ కూల్చివేత గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు లోకేష్ ఎదుట తమగోడు విన్పించుకున్నారు. ఇప్పటం గ్రామస్థుడు సుబ్బారావు మాట్లాడుతూ... 70 ఏళ్ల నుండి గ్రామంలో ఉంటున్నాం. గ్రామం నుండి 50 మంది ఎమ్మెల్యే దగ్గరకు వెళ్ళాం. 80 అడుగుల రోడ్డు ఉంది కదా విస్తరణ ఉండకుండా నేను చూసుకుంటా అని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట నమ్మి వచ్చేసాం. ఉన్నట్టుండి శుక్రవారం ఉదయం 6 గంటలకే మూడు క్రేన్లు, 20మంది పోలీసులు వచ్చారు. గ్రామస్తులు అడ్డుపడటంతో మరో 2 బస్సుల్లో పోలీసులు వచ్చారు. 15మందిని అరెస్ట్ చేసి దుగ్గిరాల పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రెక్కల కష్టంతో నిర్మించుకున్న ఇళ్లు అని కాళ్ళ మీద పడివేడుకున్నా మా ఇళ్లు కూల్చేశారని వాపోయారు. మరో బాధితుడు పిచ్చయ్య మాట్లాడుతూ 30ఏళ్ల నుండి కిరాణా దుకాణం పెట్టుకొని జీవిస్తున్నా. ఎంతో కష్టపడి నిర్మించుకున్న షాపుని కూల్చేశారు. మేము ఉపాధి కోల్పోయాం. కొంత మంది స్టే తెచ్చుకున్నా ఇళ్లను కూల్చేశారు. చాలా ఘోరంగా ప్రవర్తించారు. కాస్త సమయం ఇవ్వాలని వేడుకున్నా వినకుండా షాపు ధ్వంసం చేశారని విలపించారు. బాధితుల్లో ఒకరైన పున్నమ్మ మాట్లాడు తూ ఆరు నెలల క్రితం అధికారులు వచ్చి రోడ్డు విస్తరణ ఉంది అంటూ మార్కింగ్ చేసి వెళ్ళారు. మా ఇంటి ముందు వరకే మార్కింగ్ ఉంది. ఈ మధ్య కాలంలో మళ్ళీ వచ్చి రీ మార్కింగ్ చేసి ఇళ్లు కూడా పోతుంది అని చెప్పారు. మీరు వేసిన మార్కింగ్ ని మీరే ఎలా మారుస్తారని ప్రశ్నించినా సమాధానం చెప్పకుండా వెళ్ళి పోయారు. శుక్రవారం క్రేన్లు తెచ్చి ఇళ్లు కూల్చేశారు. కేవలం రాజకీయ కక్ష తోనే మా ఇళు కూల్చారు. వైసిపి కి ఓటు వెయ్యలేదు అనే కక్షతో రీ మార్కింగ్ చేసి ఇళ్లు కూల్చే శారని కన్నీటి పర్యంతమైంది. రెక్కాడితే గానీ డొక్కాడని మా బతుకులు రోడ్డున పడ్డాయి... మా పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని బాధితులు వాపో యారు. ఎట్టి పరిస్థితులు మనోస్థయి ర్యం కోల్పోవద్దు... విధ్వంసక పాలకులపై కలసికట్టుగా పోరాడదాం... మీకు నేనున్నా... ధైర్యం ఉండంటంటూ బాధితులకు లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఇప్పటంలో బాదుడే బాదుడు

ఇళ్ల కూల్చివేత బాధితులను పరామర్శించిన అనంతరం ఇప్పటం గ్రామంలో యువనేత లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రం పంచుతూ ప్రజల కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. చెత్త పన్ను పేరుతో ప్రజల్ని వేధిస్తున్నారు. చెత్త పన్ను కట్టకపోతే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తాం, నీటి కనెక్షన్ కట్ చేస్తామని బెదిరించడం దారుణమని లోకేష్ మండిపడ్డారు. అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల్ని హింసిస్తున్నారు. ప్రజల ఆదాయం పెరగలేదు..విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్ను, ఆర్టీసి ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా కుడి చేత్తో పది రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో జగన్‌రెడ్డి వంద రూపాయిలు కొట్టేస్తున్నారని పేర్కొన్నారు.

## ధరల స్థిరీకరణ నిధి ఏమైంది జగన్ రెడ్డీ?

### టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూటిప్రశ్న



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 9: రాష్ట్రంలో టమోటా రైతుల పరిస్థితి 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి' అన్నట్లుగా ఉందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లో కిలో టమోటా ధర రూ.3కి పడిపోయి రైతు కంట కన్నీరు తెప్పిస్తున్న వార్తాంశాన్ని ట్విట్టర్ ట్యాగ్ చేస్తూ తీవ్రంగా స్పందించారు. రైతుకు మూడురూపాయలు కూడా దక్కక పంట నేలపాలు చేస్తుండగా, వినియోగదారులు మాత్రం కిలో రూ.30కి పైనే పెట్టి కొనాల్సి వస్తోందన్నారు. రైతులను ఆదుకునేందుకు జగన్ రెడ్డి చెప్పిన ధరల స్థిరీకరణ నిధి ఏమయ్యింది? దీనికి కేటాయిస్తానన్న రూ. 3 వేల కోట్లు ఎటుపోయాయి? కనీస ధర లేక నష్టపోతున్న టమోటా రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## జగన్ రెడ్డి పాపం...క్రీడాకారులకు శాపం!

### క్రీడాప్రాంగణాలను ప్రైవేటుపరంపై చేయడంపై ఆగ్రహం

### టిడిపి యువనేత లోకేష్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 9: జగన్‌రెడ్డి పాలన ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) క్రీడాకారుల పట్ల శాపంగా మారిందని టిడిపి యువనేత నారా లోకేష్ తీవ్రంగా మండిపడ్డారు. పేద క్రీడాకారులు ప్రాక్టీస్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న గ్రౌండ్స్‌ని శాప్ ప్రైవేట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడం దుర్మార్గమైన చర్య. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో శాప్ ఆధ్వర్యంలోని 52 బ్యాడ్మింటన్, 10టెన్నిస్ కోర్టులు, 4స్కేటింగ్ రింగ్లను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసి పేద క్రీడాకారులకు తీరని అన్యాయం చేస్తోంది వైసిపి ప్రభుత్వం. ఈ ప్రక్రియ వలన క్రీడాకారులు ఫీజులు చెల్లించలేక క్రీడలకు దూరమై తద్వారా రాష్ట్రం క్రీడల్లో వెనుకబడే ప్రమాదం ఉంది. నేషనల్ గేమ్స్ లో పాల్గొన్న 300మంది క్రీడాకారులకు చివరి నిమిషం వరకూ ఎటువంటి సాయం అందించకుండా వేధించారు. ఇప్పుడు ఏకంగా పేద క్రీడాకారుల జీవితాలతో గేమ్స్ ఆడుతున్నారు. శాప్ లో అర్హత, క్రీడలకు సంబంధం లేని వారిని, వయస్సు మీరిన వారిని సలహాదారులుగా పెట్టుకుని అడ్డగోలుగా జీతాలు ఇచ్చి పోషించడానికి లేని అభ్యంతరాలు పేద క్రీడాకారుల విషయంలోనే ఎందుకు వస్తున్నాయని లోకేష్ ప్రశ్నించారు.





# ఇప్పటం బాధితులకు అండగా

# యువనేత లోకేష్















# ఇప్పటంలో...
# లోకేష్‌కు నీరాజనం



# రైతు భక్షక కేంద్రాలుగా మారిన రైతు భరోసా కేంద్రాలు



- ధాన్యం బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం
- గత ఖరీఫ్‌లో 40.31 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు
- ఈ ఏడాది 34 లక్షల టన్నులకే పరిమితం... ఇది దుర్మార్గం
- తెలంగాణ గత ఏడాది 70 లక్షల టన్నులు కొనుగోలు
- ఈ ఏడాది ఖరీఫ్‌లో కోటి టన్నుల లక్ష్యం
- ధరల స్థిరీకరణ నిధి రూ.3 వేల కోట్లు ఏమైంది?
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి, నవంబరు 9(చైతన్యరథం): ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతుల పేరెత్తే అర్హత జగన్‌రెడ్డికి లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... మంత్రుల కమిటీ ఏర్పాటయిన తర్వాత ఆక్వా రైతులు మరింత నష్టపోయారు. రాష్ట్రంలో ప్రతి మద్యం సీసాపై ప్రభుత్వ పెద్దలకు కమీషన్ వెళ్తున్నట్లే, ఆక్వా మేత మీద కూడా టన్నుకి రూ.5 వేలు కమీషన్ వెలుతోంది. ఏడాదికి రూ.5 వేల కోట్ల లూటీకి కుట్ర జరుగుతోంది. ధాన్యం సేకరణ ఈ ఏడాది ఖరీఫ్‌లో 34 లక్షల టన్నులకే పరిమితం చేయడం దుర్మార్గం. రాష్ట్రంలో ధాన్యం, ఆక్వా సాగుచేసే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగన్‌రెడ్డి పాలనలో వ్యవసాయరంగం పూర్తిగా కుదేలైంది. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో రాష్ట్రం ఉంది. వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌లో 30శాతం మాత్రమే ఖర్చుపెడుతున్నారు. వ్యవసాయ సమీక్షల్లో మాత్రం జగన్‌రెడ్డి ఊదరగొడతారు. చెప్పేదొకటి, చేసేదొకటి.

## రేషన్ బియ్యం ఎగుమతిలో కుంభకోణం

మరోవైపు రేషన్ బియ్యం ఎగుమతిలో పెద్దఎత్తున అవినీతి కుంభకోణం జరుగుతోంది. రేషన్ బియ్యం కాకినాడ, కృష్ణపట్నం పోర్ట్ నుంచి పెద్దఎత్తున ఎగుమతి జరుగుతోంది. మరోవైపు రైతులకు మద్దతు ధర లభించడం లేదు. తెలంగాణలో మూడో రోజే డబ్బులేస్తూ 75కేజీల బస్తాలో అరకేజీ కూడా ఎక్కువ తీసుకోవడం లేదు. ఇక్కడ మాత్రం నెల్లూరులోనే క్వింటాల్‌కు 20నుంచి 25 కేజీల వరకు మిల్లర్లు, వైసీపీ నేతలు ఎక్కువ తీసుకుంటున్నారు. ఇక్కడి రైతులు భారీగా దోపిడీకి గురవుతున్నారు.

## రొయ్యల మేతలో రూ.5 వేల కోట్ల లూటీ

ఆక్వా రైతుల సమస్యలపై బొత్స, సజ్జల, సీదిరి అప్పలరాజుతో కమిటీ వేశారు. రొయ్యలకు వంద కౌంట్‌కు మార్కెట్‌లో రూ.220 ఉంటే, రూ.240కి కొనాలని చెప్పారు. రేట్లు ఫిక్స్‌చేశారు. ఇప్పుడు వందకౌంట్ రూ.190కి పడిపోయింది.ఇవాళ సాక్షిలోనే వచ్చింది. అలాంటప్పుడు కమిటీ ఎందుకువేశారు? చట్టం తీసుకువచ్చిన తర్వాత ఎందుకు ధరలుపడి పోయాయి? మీ బ్లాక్ మెయిల్ వల్లే ధరలు తగ్గాయి. మద్యం సీసాపై ప్రభుత్వ పెద్దలు రూ.5 రూపాయిలు వసూలు చేసినట్టే.. ఇవాళ ఆక్వా విషయంలో ఫీడ్ కంపెనీల నుంచి కేజీకి రూ.5 చొప్పున టన్నుకు రూ.5వేలు అడుగుతున్నారు.ఫీడ్ ఫ్యాక్టరీలు ఏపీలోనే ఎక్కువ ఉన్నా యి.ఏడాదికి 10లక్షల టన్నుల రొయ్యల మేత ఉత్పత్తి అవుతోంది. దీంతో రొయ్యల మేతపై ఏడాదికి రూ.5 వేల కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మేం ఆక్వా రైతులకు రూ.2కే కరెంట్ ఇవ్వగా, ఇప్పుడుజోన్, నాన్‌జోన్ అంటూ నాన్‌జోన్‌లో రూ.4.50వసూలు చేస్తున్నారు. 60 హార్స్ పవర్‌దాటితే ఏ జోన్ అయినా రూ.4.50వసూలు చేస్తున్నారు.మేం ఏరియేటర్స్ రూ.36 వేలది రూ.12వేలకే ఇవ్వగా, జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత ఆపేశారు. మోటార్లు మేం సబ్సీడీపై ఇస్తే ఇప్పుడు ఆపేశారు. కమిటీ వేసి రేట్‌ఫిక్స్ చేసిన తర్వాత రొయ్య ధర కేజీకి రూ.50 తగ్గితే కమిటీ ఏంచేస్తోంది? ధరల స్థిరీకరణ నిధి రూ.3వేల కోట్లు ఏమయ్యాయి?

## ప్రకటనల్లో పచ్చి మోసం

అక్టోబరు 17న జగన్‌రెడ్డిఇచ్చిన యాడ్‌లో రూ. 1.33 లక్షలకోట్లు వ్యవసాయ పథకాలకు ఖర్చు పెట్టామనిచెప్పారు.ఇందులోధాన్యం కొనుగోలుకు రూ.45, 899 కోట్లు, ఇతర పంటల కొనుగోలుకు రూ.7,156 కోట్లు.. అంటే దాదాపు రూ.53వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఇది రైతుల కోసం ఖర్చా? ఇదేమైనా దానమా? మీరు మిల్లింగ్ చేసుకోవ డం లేదా, ఎఫ్‌సీఐకి అమ్ముకోవడం లేదా, సివిల్ సప్లైయిస్ కోసం వాడుకోవడం లేదా? ఈ విధమైన ప్రకటనలు రైతులను అవమానించడం కాదా?

## రైతుల పేరెత్తే అర్హత జగన్ రెడ్డికి లేదు

జగన్‌రెడ్డి చేస్తున్నది పచ్చి మోసం. ఆక్వాపై కమిటీ మోసం,ప్రతిగింజా కొంటామని చెప్పడంమోసం, ధరల స్థిరీకరణ నిధిమోసం. రైతుల పేరెత్తే అర్హత జగన్‌రెడ్డికి లేదు. రైతులు సర్వనాశనం అయ్యారు. మైక్రో ఇరిగేషన్, యాంత్రీకరణ ఎందుకు ఆపేశారు? మేం 2017-18 ఒక్కఏడాదే మైక్రోఇరిగేషన్‌కు రూ.1250 కోట్లు ఖర్చుచేస్తే, ఎందుకు ఆపేశారు. యాంత్రీకరణ, రైతురథం కలిపి 2017-18లో రూ.650కోట్లు ఖర్చు పెడితే ఎందుకు ఆపేశారు? వీటన్నింటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. పామాయిల్ ధర పడిపోయింది. ఎందుకు ఆదుకోవడం లేదు?

## రైతు భరోసా కేంద్రాలు కాదు.. రైతు భక్షక కేంద్రాలు

రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయి. మూడున్నరేళ్లలో రైతులను ఇంత నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాన్ని మేంఇంతవరకు చూడలేదు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆపేసే హక్కువెవరిచ్చారు? సూక్ష్మ పోషకాలు మేం ఉచితంగా ఇస్తే, మీరు ఆపేశారు. రొయ్య రైతులకు ట్రాన్స్ ఫార్మర్ పెట్టాలంటే రూ.2 లక్షలు కట్టాలి. మేం ఉచితంగా ఇచ్చాం. వీటన్నింటిపై ఎలాంటి చర్చకైనా మేం సిద్ధం.

## డీఎస్పీ బదిలీల్లో ఒక సామాజిక వర్గానికే పెద్దపీట

డీఎస్పీ బదిలీల్లో 30శాతానికి పైగారెడ్డి సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పెద్దపీటవేశారు.మీఆర్డర్ చూసి మేం చెబుతున్నాం. టీడీపీ హయాంలో పీకే సలహాల మేరకు పచ్చి అబద్ధాలు జగన్‌రెడ్డి చెప్పారు. డీఎస్పీల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన 35మందికి ప్రమోషన్లు అంటూ అబద్ధాలతో ప్రజలను పక్కదారి పట్టించారు. పింక్ డైమండ్ మాదిరిగానే ఇది పచ్చిమోసం. ఇప్పుడు జగన్‌రెడ్డి ఏంసమాధానం చెబుతారు? సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లలో ఏ సామాజికవర్గానికి ప్రాధాన్యం ఇచ్చారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. దేనికైనా హద్దులుంటాయి. ఆ హద్దులు దాటి వెళుతున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు.

# మద్దతు ధర లభించక తెగనమ్ముకుంటున్న రైతులు

ధాన్యానికి మద్దతు ధర లభించక రైతులు తెగనమ్ముకుంటున్నారు. ధాన్యం టన్నుకు రూ.20,400, క్వింటా రూ.2,040మద్దతు ధరఉంది.టన్నుకు రూ.4 నుంచి రూ.5వేల వరకు తక్కువకు రైతులు తమ ధాన్యం అమ్ముకునే పరిస్థితినెలకొంది. జగన్‌రెడ్డి ధాన్యం సరిగా కొనుగోలు చేయడంలేదు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు 6నెలల వరకు చెల్లించడం లేదు.చంద్రబాబు హయాంలో ఏడురోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించాం.తెలంగాణలో మూడో రోజే డబ్బులు వేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ 34లక్షల మెట్రిక్ టన్నులే లక్ష్యంగా పెట్టారు. గతేడాది ఖరీఫ్‌లో 40.31లక్షల మెట్రిక్ టన్నులు కొన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌కి 34లక్షలకే పరిమితం చేశారు. తెలంగాణ గతేడాది ఖరీఫ్‌లో 70లక్షల టన్నులు కొనుగోలు చేయగా, ఈ ఏడాది కోటి టన్నులు లక్ష్యంగా పెట్టుకుంది. రూ.20వేల కోట్లు రైతులకు చెల్లించడానికి సిద్ధం చేశామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి గంగుల కమలాకర్‌రెడ్డి అధికారికంగా చెప్పారు. జగన్‌రెడ్డి గతేడాది ఖరీఫ్‌లో 40లక్షల టన్నులు కొంటే,ఈ ఏడాది ఖరీఫ్‌లో 60లక్షల టన్నులకు పెంచాల్సింది పోయి 34లక్షల టన్నులకు తగ్గించారు. రాష్ట్రంలో మిల్లింగ్‌ఛార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీల కింద ఒక్క నెల్లూరులోనే రూ.247కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గోదావరి జిల్లాల్లో రూ.900కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ జగన్‌రెడ్డి హయాంలోనివే. రవాణా, గోనెసంచులు, హమాలీల ఖర్చులు మావే అంటూ పెద్ద పెద్ద హోర్డింగ్‌లు పెట్టే జగన్‌రెడ్డీ.. జరుగుతున్నదేమిటి? వరిపండించే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు తప్పు చేయలేదని తేలింది

- జగన్ రెడ్డి రాజీనామా చేయాలి
- ముదిరిన కుల పిచ్చి
- 53 మంది డీఎస్పీల్లో 19 మంది సొంత కులంవారే
- 800 నామినేటెడ్ పోస్టులు సొంత సామాజిక వర్గం వారికే
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



అమరావతి, నవంబరు 9(చైతన్యరథం): తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు తప్పు చేయలేదని తేలినందున జగన్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్‌చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా... చంద్రబాబు హయాంలో ఒకే కులానికి పదవులు ఇవ్వలేదని, డీఎస్పీల ప్రమోషన్లలో ఎవరికీ ఎలాంటి అన్యాయం చేయలేదని హెూంమంత్రి సుచరిత మార్చి 10న శాసనసభలో 12637వ నెంబరు ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. డీఎస్పీ ప్రమోషన్లలో 37మందిలో 35మందికి ఒకే సామాజిక వర్గానికి చంద్రబాబు ప్రమోషన్లు ఇచ్చారని నాడు జగన్మోహన్‌రెడ్డి చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధమని అసెంబ్లీ సాక్షిగా తేలింది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ జగన్ రాజీనామా చేయాలి. 36మందికి డీఎస్పీలుగా ప్రమోషన్‌లు పొందగా, వారిలో 17మంది ఓసీలు, 12 మంది బీసీలు, ఆరుగురు ఎస్సీలు, ఒక ఎస్టీ ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్రలో జగన్‌రెడ్డి తన సొంత సామాజికవర్గానికి పోస్టింగ్‌లు వేయించుకున్నారు. 53మంది డీఎస్పీల్లో 25 శాతం మంది సొంత సామాజికవర్గం వారే ఉన్నారు. 29సబ్ డివిజన్లలో 19 మంది సొంతకులం వారే. ఒక్క కాపుకు కూడా పోస్టింగ్ ఇవ్వలేదు. ప్రముఖ పట్టణాల్లో ఒక్క బీసీకి, ఎస్సీకి గానీ పోస్టింగ్ లేదు. ప్రతిప్రాంతంలోను సొంత సామాజికవర్గానికే పోస్టింగ్‌లు వేయించారు. వడ్డించే వాడు మనవాడైతే ఎక్కడున్నా ఫరవాలేదు అన్న విధంగా జగన్‌రెడ్డి తన సొంత సామాజికవర్గాన్ని పెంచి పోషిస్తూ బడుగు బలహీనవర్గాలను జేసీబీలతో, రోడ్డు రోలర్లతో అణగదొక్కుతున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో, సలహాదారుల్లో, పార్లమెంటు పదవుల్లో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ప్రతిశాఖలో అంతా సొంత సామాజికవర్గమే. డీఎస్పీ అంటే అత్యంత కీలకమైన బాధ్యతలు కలిగిన పోస్టు. 29సబ్ డివిజన్లలో 19మంది చోట్ల సొంత కులం వారినే నియమించారు. ఉత్తరాంధ్రలో కూడా సొంత సామాజికవర్గాన్ని తీసుకెళ్లి పోస్టింగ్ వేయించుకున్నారు. 2017లో ఏసీబీకి అడ్డంగా దొరికి అరెస్టయిన డీఎస్పీ వై.హరనాథ్‌రెడ్డిని టెక్కలి డీఎస్పీగా నియమించారు. ఇతని మీద అనేక అభియోగాలున్నాయి. కర్నూలు, కడప, అనంతపురం, బెంగుళూరులో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టుకున్నారు. నిజాయితీగా పనిచేసే బీసీ, ఎస్సీ అధికారులకు పోస్టింగ్ కూడా ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నారు. ఎన్నికల్లో అనుకూలంగా పనిచేసేందుకే ఈ పోస్టింగ్‌లు ఇచ్చారు. ప్రభుత్వ చర్యలతో పోలీస్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో తీవ్ర అనిశ్చితి, అసంతృప్తి నెలకొంది. రాత్రింబవళ్లు శాంతిభద్రతలు కాపాడే పోలీసు అధికారులకు ఇచ్చే గౌరవం ఇదేనా? మీ సామాజికవర్గం కాకపోతే పోస్టింగ్ ఇవ్వరా? చంద్రబాబు తన సామాజిక వర్గానికే డీఎస్పీ ప్రమోషన్లు ఇచ్చారని జగన్‌రెడ్డి నుంచి వైసీపీ నేతలంతా ఎన్నికలకు ముందు తప్పుడు ప్రచారం చేశారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సైతం తప్పుడు ఫిర్యాదుచేశారు. వాస్తవానికి అప్పుడు 36మందికి డీఎస్పీలుగా ప్రమోషన్ వచ్చింది. వారిలో 17మంది ఓసీలు, 12మంది బీసీలు, ఆరుగురు ఎస్సీలు, ఒక ఎస్టీ ఉన్నారు. 17మంది ఓసీల్లో ఐదుగురు కమ్మ, ముగ్గురు కాపు,ముగ్గురు రెడ్డి, ముగ్గురు బ్రాహ్మణులు ఉన్నారు. ఇద్దరు రాజు, మరొకరు ఇతర ఓసీ కులానికి చెందిన వారు ఉన్నారు. నాడు జగన్ రెడ్డి ఆరోపణలు పచ్చి అబద్ధమని అసెంబ్లీ సాక్షిగా తేలింది. తనకున్న కులపిచ్చితో 800నామినేటెడ్ పోస్టులను తన సొంత సామాజిక వర్గానికి ఇచ్చుకున్నాడని గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు.




## టిడిపి సీనియర్ నేత వెంకటేశ్వరరెడ్డి మృతి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా

విజయవాడ(చైతన్యరథం), నవంబర్ 9: అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, 62 డివిజన్ మాజీ అధ్యక్షుడు మెట్టు వెంకటేశ్వరరెడ్డి భౌతిక కాయానికి మాజీ శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు నివాళులర్పించారు. సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వెంకటేశ్వరరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో పార్టీ ఒక క్రమశిక్షణగల సైనికుణ్ని కోల్పోయిం దని ఈ సందర్భంగా ఉమా ఆవేదన వ్యక్తంచేశారు.

## అయ్యన్నపాత్రుడుకు ప్రముఖుల పరామర్శ

నర్సీపట్నం (చైతన్యరథం), నవంబర్ 9: ఇటీవల సిఐడి వేధింపులకు గురైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును బుధవారం పలువురు ప్రముఖులు కలిసి సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యరపతినేని శ్రీనివాసరావు పెద్దఎత్తున తెలుగుదేశంపార్టీ అభిమానులతో కలిసి నర్సీపట్నం వెళ్లి అయ్యన్నను పరామర్శించి, ప్రభుత్వంపై ఆయన చేస్తున్న పోరాటానికి అండగా నిలుస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి వెంట ఆయన తనయుడు నల్లమిల్లి మనోజ్, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరాసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు దేవాదానరెడ్డి తదితరులు ఉన్నారు.







# రాష్ట్రాన్ని రెడ్ల రాజ్యంగా మార్చిన జగన్‌రెడ్డి

**● అణగారిన కులాలను ఇంకా అణగదొక్కుతున్న వైసీపీ ప్రభుత్వం**

**● మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్**

అమరావతి, నవంబరు 9(చైతన్యరథం): జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రాన్ని రెడ్ల రాజ్యంగా మార్చేశారని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మండి పడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్ తన సొంత సామాజికవర్గాన్ని పెంచి పోషిస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గంలో కూడా జగన్ రెడ్డి తన దోపిడీకి సహకరించే వారికి మాత్రమే పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఈరాష్ట్రంలో స్థానం ఉందా? అనే అనుమానం కలుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధికారానికి అనర్హులా? అని అనిపిస్తోంది. 2017లో ఏసీబీకి అడ్డంగా దొరికిన వై.హరనాథ్‌రెడ్డికి దళితులు, గిరిజనులు, బీసీలు అత్యధికంగా ఉన్న టెక్కలి ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చారు. 53మందికి డీఎస్పీ పోస్టింగ్ ఇస్తే అందులో 19మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే. 29 సబ్ డివిజన్లలో డీఎస్పీలుగా పోస్టింగులు ఇస్తే అందులో 19మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. ఒక్క కాపు కులస్తుడికి కూడా పోస్టింగ్ ఇవ్వలేదు. అంతేకాకుండా ముఖ్య పట్టణాల్లోని డివిజన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన ఒక్కరికి కూడా పోస్టింగ్ ఇవ్వలేదు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి తనఅక్రమాలకు సహాయపడతారనే వీరికి డీఎస్పీలుగా పోస్టింగులుఇచ్చారు. గతంలో 35మందికి కమ్మ సామాజిక వర్గానికి చెందినవారికి డీఎస్పీ పదవులిచ్చారని జగన్‌రెడ్డి విమర్శించారు. ఇదిరెడ్ల రాజ్యమో, ప్రజా రాజ్యమో అర్థం కావడంలేదు. తన రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి సహకరించే వ్యక్తుల కు జగన్ పట్టం కడుతున్నారు. అవినీతి పరుగులుగా ముద్రపడిన వ్యక్తులకు డీఎస్పీ పోస్టింగులు ఇచ్చారు. అవినీతి డీఎస్పీలు భవిష్యత్తులో సహకరించాలనేదే జగన్ ఉద్దేశం. చంద్రబాబు డీఎస్పీల నియామకంలో అందరికి సమాన న్యాయం చేశారు. ఇది నిరూపితమైంది. కులపిచ్చిగల



జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక అర్హత లేదు. నైతికబాధ్యత వహిస్తూ జగన్ రాజీనామా చేయాలి. జగన్ కులదురహంకారాన్ని అణచాల్సిన అవసరముంది. అధికశాతంరెడ్డి సమాజాకి వర్గానికే పోస్టులు కట్టబెట్టడంలో అర్థమేమిటి? డీఎస్పీ బదిలీల్లో సొంత కులానికే ప్రాధాన్యతనిచ్చిన జగన్‌రెడ్డి దీనిపై సమాధానం చెప్పాలి. బలిజ కులానికి చెందినవారు రాష్ట్రంలో లేరా? నీ ఒక్క కులానికి చెందినవారు మాత్రమే ఉన్నారా? ఎందుకింత కుల పిచ్చితో రగిలిపోతున్నారు? డీఎస్పీ ప్రమోషన్లలో 37 మందిలో 35మందికి ఒకే సామజిక వర్గానికి చంద్రబాబు ప్రమోషన్లు ఇచ్చారనడం అబద్ధం. 36మందిలో 17మంది ఓసీ, 12 మంది బీసీ, ఆరుగురు ఎస్సీ, ఒక ఎస్టీ ఉన్నారు.

### 32 మంది ఎంపీలనిచ్చినా ప్రత్యేక హోదా తేలేకపోయిన జగన్

ప్రత్యేక హోదా వస్తే ప్రతి జిల్లా ఒక రాజధానిగా మారుతుందని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి 32 మంది పార్లమెంటు సభ్యుల్ని అందించినా ప్రత్యేక హోదా తేలేకపోయారు. ప్రతి జిల్లాని ఒక రాజధానిగా మార్చలేకపోయారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురాలేకపోయారు. కులపిచ్చితో రెడ్లని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేశారు. ఇది కుల పిచ్చికి పరాకాష్ట. వెనుకబడిన కులాలవారు జగన్ మోసపు మాటలు నమ్మొద్దు. రెడ్డి సమాజాకివర్గంవారు దోచుకోవడానికి, దాచుకోవడానికి స్థానం కల్పించారు. బీసీలను మాత్రం కులాలవారీగా, ప్రాంతాలవారిగా విడగొట్టారు. కులచిచ్చు పెట్టి సాధించిందేమిటో తెలపాలి. వెనుకబడిన వర్గాలకిచ్చిన కార్పొరేషన్లలో పనిచేయడానికి కార్యాలయాలు లేవు, ఒకవేళ కార్యాలయాలున్నా వాటిలో కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. అభివృద్ధి చేద్దామంటే ఒకపైసా నిధులుఉండవు. ఎస్సీ కార్పొరేషన్‌ను రద్దు చేశారు. దళితులను విడగొట్టి కార్పొరేషన్లు పెట్టారు. మాలలకుగానీ, మాదిగలకు గానీ, రెల్లి కులానికి చెందిన ఒక్కరికి కూడా స్వయం ఉపాధి మార్గాలను అందించలేదు. మీరు అణగదొక్కు తుంటే మేం అణగారిపోవాలా? రాష్ట్రంలోని బీసీలు మేల్కోవాలి. దళితులు జాగ్రత్తంకావాలి. గిరిజనులు ఉద్యమం బాట చేపట్టాలి. మన పిల్లల్ని భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. జగన్, తన జాతి అహంకారాన్ని, కుల పిచ్చిని అంతమొందించేవరకు రాష్ట్రంలోని బీసీలు, ఓసీలు రాజులు, కాపులు, బ్రాహ్మణులు అందరూ తిరగబడాలి. బీసీల్లో అర్హులులేరా? బీసీల్లో సమర్థవంతంగా పనిచేసేవారున్నారు. 2017లో ఏసీబీ కి అడ్డంగా దొరికి ఒన వై.హరనాథ్‌రెడ్డిని టెక్కలి డీఎస్పీగా ఎలా నియమిస్తారు? తన కులంవారైతే తనపై ఉన్న ఏసీబీ కేసునైనా ఎత్తేస్తారు. తన కులంవాడైతే ఎంత దోచుకున్నా, దోపిడీ చేసినా పర్వాలేదు. కేవలం రాజకీయ కక్ష కోసం ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. వేధింపులకు గురి చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాకు, రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఒక డీఎస్పీ అమరావతి రైతులు పాదయాత్ర సందర్భంగా ఎక్కడోమూలన పార్కు చేసుకున్న రథాన్ని, అందులోని హార్ట్ డిస్కులను పగులగొట్టి తీసుకెళ్లి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రజాసంఘాలు చేసే పోరుబాటను కూడా నిర్వీర్యంచేయాలని చూశారు. తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలను నిర్బంధిస్తున్నారు. వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. వారిని హౌస్ అరెస్టులు, ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. ఇలాచేసి ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఆలోచన వైసీపీ నాయకుల్లో ఉంది. జగన్మోహన్‌రెడ్డి అవినీతిపరులు, దోపిడీ దారులకు డీఎస్పీ పోస్టులు ఇవ్వడాన్ని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్రంలో మహిళా ఓటర్లే అధికం

**ముసాయిదా జాబితా ప్రకటించిన సీఈవో**

**ఆధార్ అనుసంధానం తప్పనిసరి కాదు**

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 9: ఆంధ్ర ప్రదేశ్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్ (సీఈవో)ముకేష్ కుమార్ మీనా ప్రకటించారు. నవంబరు 9నాటికి రాష్ట్రంలో 3,98,54,093 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారిలో 2,01,34,621 మంది మహిళా ఓటర్లు, 1,97,15,614 మంది పురుష ఓటర్లు, 68,115 సర్వీసు ఓటర్లు, 3,858 ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 18-19 ఏళ్ల వయసున్న ఓటర్ల సంఖ్య 78,438గా ఉన్నట్లు వెల్లడించారు. నకిలీ ఓటర్లు, మృతులు, ఒకే పేరుతో వేర్వేరుచోట్ల నమోదైన ఓటర్లను ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. 10,52,326మంది ఓటర్లను జాబితా నుంచి డిలీట్ చేశామని సీఈవో వెల్లడించారు. గతేడాది ఓటర్ల జాబితాతో పోలిస్తే ఈసారి 8,82,366 మంది ఓటర్లు తగ్గారని పేర్కొన్నారు. ఓటరు కార్డు కోసం ఆధార్‌ను తప్పనిసరి చేయడం లేదని సీఈవో స్పష్టం చేశారు. అయితే, ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధాన ప్రక్రియ ఇప్పటికే 60శాతం మేర పూర్తయిందన్నారు. ఓటరు నమోదు కోసం వాలంటీర్ల సేవలను వాడుకోవద్దని ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. ఎమ్మెల్సీ



పట్టభద్రులు, టీచర్ల ఓటర్ల నమోదు ప్రక్రియపై ఫిర్యాదులు వచ్చాయని, వీటిపై 19వ తేదీ వరకు విచారణ చేపడతామని తెలిపారు. తప్పుడు ధ్రువీకరణ ఇచ్చే అధికారులపై చర్యలుతీసుకుంటామని చెప్పారు. ఈ సారి నిరాశ్రయులకు ఓటరు కార్డు ఇవ్వాలని ఈసీ నిర్ణయించిందన్నారు. ఎలాంటి గుర్తింపూ లేకపోయినా విచారణ అనంతరం వారికి ఓటరు కార్డు జారీ చేస్తామని ప్రకటించారు.

# జీతాలు సకాలంలో ఇచ్చినట్లు చూపితే రాజీనామా చేస్తా

- గ్రామ కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్టీసీ ఉద్యోగులకు సకాలంలో అందని జీతాలు
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 3 నెలలుగా అందని జీతాలు
- ప్రభుత్వం జీతాలు ఇచ్చే విధానం సరైనదికాదు
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు

అమరావతి, నవంబరు 9(చైతన్యరథం): గ్రామ కార్యదర్శులు, వాలంటీర్లు, ఆర్టీసీ ఉద్యోగులు మొత్తం దాదాపు 13లక్షల మందికి ఏ నెలజీతం ఆ నెల ఇచ్చినట్లు ప్రభుత్వం చూపితే తనపదవికి రాజీనామా చేస్తానని టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు చాలెంజ్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...వారికి ఏనెల జీతం ఆనెల ఇచ్చినట్లు చూపలేకపోతే ప్రభుత్వం ఏంచేస్తుందో సమాధానం చెప్పాలి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే13 లక్షల 30 వేల మందికి ఏనెల జీతం ఆనెల ఇవ్వడంలేదు. నవంబరు 9వ తేదీ వచ్చినా రాష్ట్ర ఉద్యోగులకు 30శాతం మందికి ఇంతవరకు జీతాలురాలేదు. పోలీస్, హెల్త్ డిపార్టుమెంట్లు తప్ప టీచర్లకు, మున్సిపల్, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగు లకు ఇంత వరకు పెన్షన్లు రాలేదు. ఎప్పుడొస్తాయో తెలియదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 3 నెలల నుంచి జీతాలు లేవు. ఆప్కాస్ పేరుతో 99 వేల మంది ఉద్యోగులు రిజిష్టర్ చేయించుకున్నారు.ఏ ఒక్క నెలలో కూడా ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఏ నెలకు ఆ నెల పూర్తిగా జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవు. 80 శాతం జీతాలు ఇచ్చి 20శాతం టెక్నికల్ సమస్యలు వచ్చాయని దాటవేస్తూ వస్తున్నారు. రెగ్యులర్‌గా జీతాలు ఇవ్వలేని ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం ఉంది. 2022 మొదలైనప్పటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. 2021లో కూడా సెప్టెంబరు, అక్టోబరరు, నవంబరు నెలల్లో జీతాలు ఇవ్వడంలో ఆలస్యం జరిగింది.

## రోజురోజుకు దిగజారుతున్న ఆర్థిక పరిస్థితి

ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. రాష్ట్రం కేవలం అప్పులపై ఆధారపడి నడుస్తోంది. అప్పులు తెచ్చి జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితులున్నాయి. రాష్ట్రంలోని 4 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 4 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్థులు, 4 లక్షల మంది పెన్షనర్లకు, వాలంటీర్లకు మొత్తం 13 లక్షల మందికి జీతాలు ఇవ్వాల్సివుంది. 5,500 కోట్లు జీతాలకు, పెన్షన్లకు ప్రభుత్వం సిద్ధం చేసుకోవాలి. 17వందల కోట్లు సామాజిక పెన్షన్లకు అవసరమవుతాయి. దాదాపు 7,200 కోట్లు 1వ తేదిన ప్రభుత్వం



సిద్ధం చేసుకోవాలి. వ్యాట్ కలెక్షన్ ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయం పెరుగుతోంది. రెవెన్యూ లోటు కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎప్పటికప్పుడు డబ్బులు ఇస్తూనే ఉంది. ఇటీవలే దాదాపు రూ.750 కోట్లు వచ్చింది. పెట్రోల్, లిక్కర్ ధరలు ప్రతి నెల పెరుగుతున్నాయే తప్ప తరగడం లేదు. గతంలో కరోనా వల్ల ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. ఈ ఏడాది అలాంటి ఇబ్బందులు ఏమీలేదు.కేంద్రం ఇచ్చే నిధులు పెరిగాయి. రాష్ట్రంలో వ్యాట్, ఇతరత్రా ఆదా యాలు పెరిగాయి.ఈ సంవత్సరం రాష్ట్రానికి రూ.48వేల కోట్లు అప్పుల పరిమితి ఉంది. ఇప్పటికే రూ.52 వేల కోట్లు అప్పుచేశారు. ఇంకా రూ.25వేల కోట్లు కావాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నారు. రూ.90 నుంచి లక్ష కోట్లు అప్పు చేసే పరిస్థితి ఉంది. ఈ డబ్బంతా ఏమవుతోందో తెలియడంలేదు. ఇంత వర కు ఒక్క శ్వేత పత్రం కూడా ఇవ్వలేదు.పత్రికలు తప్పు చెబుతున్నాయని ఈ ప్రభుత్వం పత్రికలపై పడి ఏడుస్తోంది.పత్రికలు అబద్ధాలు చెబుతుంటే నిజాలు ప్రభుత్వం చెప్పాలి. ఉద్యోగస్థుల జీతాలు ఆపాల్సిన పరిస్థితి ఎందు కొచ్చింది? కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మా వద్దకొచ్చి కొందరికి జీతాలు రావడంలేదని, జీతాల గురించి ప్రెస్ మీట్‌లు పెట్టి మాట్లాడాలని కోరారు. ఏ సంఘం రోడ్డుపైకి వచ్చి గొంతు విప్పినా ఆ సంఘంపై కక్ష సాధించే పరిస్థితి ఉంది. ఉపాధ్యాయ సంఘాలన్నిటికి ఓడీ పరిస్థితి తీసేశారు. కేవలం ప్రభుత్వానికి భజన చేసే ఒకటో, రెండో సంఘాలకు ఓడీ ఫెసిలిటీ కల్పించారు. 90శాతం సామాజిక పెన్షన్లు ఇచ్చామని గట్టిగా చెప్పే నాయకులు ఉద్యోగస్థుల జీతాలపై ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయడంలేదు. పన్నుల రాకలో మాత్రం ఒక్క రూపాయి ఆగడంలేదు. ఉద్యోగస్థుల్లో 85శాతం మంది జీతాలపై ఆధారపడి జీవిస్తున్నారు.80శాతం మంది తమజీతాల కోసం ఎదురు చూస్తుంటారు. ఇంటి అద్దెలు, పాలు, పిల్లల స్కూల్ ఫీజులు, మందులు, ఇతరత్రా నిత్యావసర ఖర్చులన్నింటికి జీతాలపైనే ఆధారపడి ఉంటారు. కాంట్రాక్టు ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగుల పరిస్థితి దారుణం. చిన్న చిన్న ఉద్యోగస్థులకు 3 నెలలుగా జీతాలు రావడంలేదు.

## ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఇంతటి దారుణ పరిస్థితులు రావడానికి కారణం ప్రభుత్వ ఆర్థిక విధానాలే. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. శ్వేతపత్రం విడుదల చేయాల్సిందిగా ఆర్థిక మంత్రిని కోరుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎండీజీ నెల నెలా ప్రకటనలు విడుదల చేస్తుంది. అలాగే ప్రభుత్వానికి వచ్చిన డబ్బుమొత్తం దేనికి ఎంత ఖర్చుపెట్టారు? పథకాలకుఇస్తే ఎంత లాభమొచ్చింది? ఎంతపెండింగ్ ఉంది? తెలపాలి.ఈ రాష్ట్రంలో సామాజిక పెన్షన్‌ల లెక్కలు మాత్రమే చెబుతున్నారు.మిగతా ఏ పథకాలకు లెక్కలు లేవు. సీఎం బటన్ నొక్కడంపై సాక్షి పేపర్‌లో ఫుల్‌పేజ్ అడ్వర్ టైజ్‌మెంట్ ఇస్తారు. స్కూల్ డ్రాప్ అవుట్స్‌పై విద్యాశాఖ మంత్రి, కార్యదర్శి చెప్పేవాటికి పొంతన లేదు. కార్యదర్శి లెక్కే కరెక్టు ఉంటుందని భావించొచ్చు. అవి అఫిషియల్ స్టాటిస్టిక్స్. అవి చూసి చెప్పడం కూడా విద్యాశాఖ మంత్రికి రావడంలేదు. ఏ లెక్కలు కరెక్టో తెలియడంలేదు.ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి దేశంలోని ఏరాష్ట్రంలోనూ ఉండదు. ప్రతినెల కరెక్టుగా జీతాలు వస్తే తప్ప ఉద్యోగుల జీవన విధానం మెరుగుపడదు. ప్రభుత్వం జీతాల విషయంలో అవలంబిస్తున్న విధానం సరైనదికాదు. టీడీపీ హయాంలో 1వ తేదీన జీతాలుఇచ్చేవారం.ఇప్పటికైనా ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు డిమాండ్ చేశారు.

# ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఎన్టీఆర్ ట్రస్ట్ స్కాలర్‌షిప్ పరీక్ష

హైదరాబాద్, నవంబరు 9: (చైతన్యరథం): పదవ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థినులకు గర్ల్స్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ టెస్ట్-2023(గెస్ట్)ను డిసెంబరు 4న నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ విద్యాసంస్థలు గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ పరీక్షను నిర్వహిస్తున్నాయి. ఈ పరీక్షలో అర్హత సాధించిన 25 మంది బాలికలకు ఎన్టీఆర్ విద్యాసంస్థల ద్వారా ఉపకార వేతనం అందజేస్తారు. మొదటి పది ర్యాంకులు సాధించిన బాలికలకు నెలకు రూ.5వేల చొప్పున, తరువాతి 15 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.3వేల చొప్పున ఎన్టీఆర్ బాలికల జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసేవరకు ఇస్తారు. ఈ సదవకాశాన్ని పదవ తరగతి చదువుతున్న బాలికలందరూ వినియోగించుకోవాలని భువనేశ్వరి కోరారు. ఆసక్తి గల విద్యార్థులు వెబ్‌సైట్ www.ntrtrust.org లో ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్లు 7660002627/28లలో సంప్రదించవచ్చని సూచించారు.



## సుప్రీంకోర్టు 50వ చీఫ్ జస్టిస్‌గా

# డివై చంద్రచూడ్ ప్రమాణస్వీకారం

### ప్రముఖుల అభినందనలు

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు 50వ ప్రధానన్యాయ మూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రితో పాటు, కేంద్రమంత్రులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తుల సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. 44ఏళ్ల క్రితం తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేస్తే, ఇప్పుడు తనయుడు అత్యున్నత పీఠాన్ని అధిరోహించడం భారత న్యాయవ్యవస్థలో తొలి సారి. కొత్త ప్రధాన న్యాయమూర్తి ఈ పదవిలో సరిగ్గా రెండేళ్లు కొనసాగుతారు.

### ఏడేళ్లు సీజేఐగా వైవి చంద్రచూడ్ రికార్డు

44 ఏళ్ల క్రితం జస్టిస్ డీవై చంద్రచూడ్ తండ్రి జస్టిస్ యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి 7 ఏళ్ల అయిదు నెలల పాటు ఆ పదవిలో కొనసాగి సుదీర్ఘకాలం కొనసాగిన సీజేఐగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఆ స్థానానికి చేరుకుంటున్న జస్టిస్ చంద్రచూడ్ 2024 నవంబర్ 10వరకు సీజేఐగా కొనసాగుతారు. 1959 నవంబరు 11న బాంబేలో జన్మించిన జస్టిస్ చంద్ర చూడ్ 2016 మే 13న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతకుముందు 2000 మార్చి 29న బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన 2013 అక్టోబరు 31న అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. అంతకుముందు 1998 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ అడిషినల్ సొలిసిటర్ జనరల్‌గా పనిచేశారు. అమెరికాలోని హార్వర్డ్ లా స్కూల్‌లో 1983లో స్కాలర్‌షిప్ మీద ఎల్ఎల్ఎం డిగ్రీ చేశారు. అక్కడ అత్యధికమార్కులు సాధించి జోసెఫ్ హెచ్.బీలె ప్రైజ్ దక్కించుకున్నారు. జ్యుడిషియల్ సైన్సెస్‌లో డాక్టరేట్ పూర్తిచేసే వరకు(1986) అదే



యూనివర్సిటీలో ఉన్నారు. అంతకుముందు ఢిల్లీ సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనమిక్స్‌లో బీఏ,ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ లా సెంటర్‌లో ఎల్ఎల్‌బీ చేశారు. ముంబయి యూనివర్సిటీ, అమెరికాలోని ఒక్ల హోమా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్‌లాలో సందర్శక ఆచార్యుడు (విజిటింగ్ ప్రొఫెసర్)గానూ సేవలందించారు. మహారాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని బాంబే హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. ఆయన న్యాయవాదిగా ఉన్నప్పటి నుంచి సామాజిక అంశాలపై సూక్ష్మదృష్టి సారిం చిన వ్యక్తిగా పేరుంది.

### మహిళలు, అల్పసంఖ్యాకుల పక్షాన వాదనలు

హెచ్ఐవీ-ఎయిడ్స్ సోకిన కారణంగా ఉద్యోగం కోల్పోయిన ఓ కార్మికుడి తరపున 1997లో ఆయన వాదించి బాధితుడికి న్యాయం చేశారు. వెట్టిచాకిరిలో కూరుకుపోయిన మహిళలు, మత, భాషాపరమైన అల్పసంఖ్యాకుల హక్కుల కోసమూ ఆయన న్యాయస్థానాల్లో వాదనలు వినిపించి బాధితుల పక్షాన నిలిచారు. 38ఏళ్ల చిన్నవయస్సులోనే 1998లో సీనియర్ అడ్వొకేట్ హెూదా పొందారు. తర్వాత అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులై 2000 మార్చి





29న బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంతవరకూ ఆ పదవిలో కొనసాగారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన 734తీర్పుల్లో భాగస్వాములయ్యారు. అందులో 520 దాకా ఆయన సొంతంగా రాశారు. ఆయన సుప్రీంకోర్టు ఈ-కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే కోర్టు విచారణలను ప్రత్యక్షప్రసారంచేసే మౌలిక వసతులను కల్పించారు. అయోధ్య, శబరిమల, సెక్షన్ 377, గర్భవిచ్ఛిత్తి, ఆధార్ చట్టాన్ని మనీ బిల్లుగా ఆమోదించడం వంటి కేసుల్లో కీలక తీర్పులిచ్చారు.

### సవాళ్ల స్వాగతం

సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ చంద్రచూడ్ ముందు పలు సవాళ్లు ఉన్నాయి. న్యాయమూర్తుల ఖాళీల భర్తీ, న్యాయ వ్యవస్థలో మౌలికసదుపాయాల కల్పన, పెండింగ్ కేసులను పరిష్కరించడం, వేగంగా న్యాయం అందించడం అందులో ప్రధానమైనవి. ఆర్టికల్ 370రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, ఎలక్టోరల్ బాండ్ స్కీం కేసుల్లో ఎలా వ్యవహరిస్తారోనన్న ఉత్కంఠ న్యాయ నిపుణుల్లో వ్యక్తమవుతోంది. సుప్రీం చీఫ్ జస్టిస్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డివై చంద్రచూడ్‌ను మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ,రాష్ట్రానికి చెందిన ఎంపిలు రఘురామ కృష్ణంరాజు, కనకమేడల రవీంద్రకుమార్, పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అభినందించారు.

# జాతీయం

NATIONAL NEWS

## జమ్మూలో జైషే కుట్ర భగ్నం



జమ్మూ: జమ్మూలో జైష్-ఎ-మహ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ముగ్గురు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసి భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. శీతాకాలపు రాజధానిలోని నార్వాల్ ప్రాంతంలో ఒక ఆయిల్ ట్యాంకర్ నుండి మూడు ఎకె అసాల్ట్ రైఫిల్స్, ఒక పిస్టల్, ఆరు గ్రనేడ్‌లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొని, విధ్వంసానికి పన్నిన కుట్రను ఛేదించినట్లు పోలీసు ప్రతినిధి తెలిపారు. సరిహద్దు ఆవల నుంచి పాకిస్థాన్ హ్యాండ్లర్ పంపిన ఆయుధాలను కాశ్మీర్‌కు తరలించే పనిని జైషే తీవ్రవాదులు మాడ్యూల్‌కు అప్పగించినట్లు ఆయన చెప్పారు.

## బాలికపై ఆరుగురు బాలుర సామూహిక అత్యాచారం

గువాహతి, నవంబరు 9: దక్షిణ అస్సాంలోని కరీంగంజ్ లో 13 ఏళ్ల బాలికపై ఆరుగురు బాలురు సామూహిక అత్యాచారం చేశారు. అందులో ఒకడు సెల్ ఫోన్ లో వీడియో కూడా తీసి మిత్రులకు షేర్ చేశాడు. నిందితులు అందరూ 13 నుంచి 15 ఏళ్ల లోపు బాలురే. పోలీసులు మంగళవారం వారిని అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం రామకృష్ణ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళీనగర్ ప్రాంతంలో టీ తోటలో పని చేసే కార్మికుల కుటుంబాలకు చెందిన ఆరుగురు బాలురు బాధితురాలి ఇంట్లోకి ప్రవేశించి, ఒంటిరిగా ఉన్న బాలికపై ఈ దారుణానికి పాల్పడ్డారు. బాధితురాలు ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఈ నెల 7న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించారు. ఆరుగురు బాలురను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి వీడియో తీసిన సెల్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి పార్థప్రతిమ్ దాస్ చెప్పారు. నిందితులను జువైనల్ హోంకు తరలించినట్లు తెలిపారు.

## గవర్నర్‌ను తొలగించమని

# రాష్ట్రపతికి డీఎంకే లేఖ



చెన్నై, నవంబరు 9: తమిళనాడులో గవర్నర్ రవీంద్ర నారాయణ్ రవి, డీఎంకే ప్రభుత్వానికి మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. ఆయనను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఓ వినతిపత్రాన్ని పంపించింది. గవర్నర్ ప్రశాంతతకు ముప్పు కల్పిస్తున్నట్లు డీఎంకే ఆరోపించింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రజలకు సేవలందించకుండా ఆయన అడ్డుకుంటున్నట్లు తెలిపింది. ఆయన మత విద్వేషాలను రెచ్చగొడుతున్నట్లు ఆరోపించింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రజలకు సేవ చేయకుండా అడ్డుకుంటున్నట్లు పేర్కొంది. శాసన సభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని మండిపడింది. రాజ్యాంగ పదవికి ఆయన అనర్హుడని పేర్కొంది. ఆయన వ్యవహార శైలి ఏమాత్రం బాగా లేదని తెలిపింది. ఈ నెల 2న రాసిన ఈ వినతి పత్రంపై డీఎంకే అధిష్ఠాన వర్గం నేతలు, ఆ పార్టీ మిత్ర పక్షాల నేతలు కూడా సంతకాలు చేసినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

భావసారూప్యతగల ఎంపీలకు డీఎంకే ఇటీవల ఒక లేఖ రాసింది. రవిని గవర్నర్ పదవి నుంచి తొలగించాలనే తమ ప్రతిపాదనకు మద్దతివ్వాలని కోరింది. తమిళనాడులో 20బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపవలసి ఉంది. కాగా, కేరళ, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్లు, ప్రభుత్వాల మధ్య కూడా పచ్చగడ్డివేస్తే భగ్గుమనే విధంగా పరిస్థితులు ఉన్నాయి.

## తెలంగాణ మంత్రి కమలాకర్ ఇంటిపై ఐటీ, ఈడీ దాడులు



హైదరాబాద్, నవంబరు 9: టీఆర్ఎస్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇంటిపైన, ఆయనకు చెందిన గ్రానైట్ సంస్థలపైన ఆదాయపు పన్ను(ఐటీ), ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం దాడులు చేశారు. గ్రానైట్ కుంభకోణం, మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఈ దాడులు జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తోపాటు కరీంనగర్ జిల్లాలోని మంత్రికి చెందిన ఇళ్లలో సోదాలు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఆయనకు కరీంనగర్‌లో గ్రానైట్ సంస్థలు ఉన్నాయి. కరీంనగర్ శాసనసభా స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కమలాకర్ కుటుంబంతో కలిసి దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తోంది.






# ఖేర్సన్ నుంచి రష్యాదళాల ఉపసంహరణ

మాస్కో: ఉక్రెయిన్ లోని ఖేర్సన్ నుంచి రష్యా దళాలను ఉపసంహరించుకోవడం ప్రారంభించాలని రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఉక్రెయిన్‌లో రష్యా కమాండర్ సెర్గీ సురోవికిన్‌ను టెలివిజన్ సమావేశం లో ఆదేశించారు. ఉక్రెయిన్ ఎదురుదాడి నేపథ్యంలో బుధవారం దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖెర్సన్ నగరం నుండి తన దళాలను ఉపసంహరించు కోవాలని రష్యా ఆదేశించింది. ఖేర్సన్ నగరం రష్యా తన ప్రత్యేక సైనిక ఆపరేషన్ సమయంలో స్వాధీనం చేసుకున్న మొదటి పట్టణ కేంద్రంగా ఉంది. ఫిబ్రవరి 24న దాడి ప్రారంభమైనప్పటి నుండి మాస్కో దళాలచే నియంత్రించబడిన ఏకైక ప్రాంతీయ రాజధాని ఇది. ఉక్రెయిన్ దళాలు నల్ల సముద్రం సమీపంలోని నగరానికి వెళ్లే మార్గంలో గ్రామాలను కొన్ని వారాలుగా స్వాధీనం చేసుకున్నాయి. ఖేర్సన్‌లో క్రెమ్లిన్-వ్యవస్థాపించిన నాయకులు పౌరులను బయటకు లాగుతున్నారు. రష్యా ప్రకటనపై ఉక్రెయిన్ సందేహాన్ని వ్యక్తంచేసింది. ఉక్రెయిన్ అధ్యక్ష సలహాదారు మైఖైలో పోడోల్యాక్ మాట్లాడుతూ కొంతమంది రష్యా సైనికులు నగరంలోనే ఉండిపోయారని తెలిపారు. రష్యా ఎటువంటి పోరాటం లేకుండా ఖేర్సన్‌ను విడిచిపెడుతున్నట్లు మాకు ఎటువంటి సంకేతాలు కనిపించడం లేదని ట్విట్టర్‌లో పేర్కొన్నాడు. రష్యన్ స్టేట్ మీడియా గ్రూప్ ఆర్‌టి అధిపతి మార్గరీట్ సిమోన్యన్ స్పందిస్తూ క్రిమియాకు మార్గాన్ని తెరవడానికి రష్యా దళాలు వెనక్కి మళ్లడం అవసరమని అన్నారు. చెచెన్ స్ట్రాంగ్ మ్యాన్ రంజాన్ కదిరోవ్ స్పందిస్తూ ఈ నిర్ణయం కష్టమైనదే కానీ న్యాయమైనదని అన్నారు. వేదన పడటం కాదు, మతిస్థిమితం లేని స్థితిలో కొట్టుకోవడం కాదు, తప్పులను సరిచేసుకోవడం ముఖ్యమని వాగ్నర్ ప్రెస్ సర్వీస్ సోషల్ మీడియాలో రాసింది. రష్యా ఖేర్సన్ ప్రాంతాన్ని వదిలివెళ్లడం వల్ల ఉక్రెయిన్‌కు అజోవ్ సముద్రంలోకి ముఖ్యమైన యాక్సెస్‌ను తిరిగి వస్తుంది. ఖేర్సన్ లో రష్యాదళాల ఉపసంహరణ మిగిలిన ప్రాంతాలపై రష్యా నియంత్రణపై ఒత్తిడి తెస్తుంది. అయితే రష్యా నుండి క్రిమియాకు ల్యాండ్ బ్రిడ్జికి అవకాశమేర్పడుతుంది. ఇది 2014లో మాస్కో స్వాధీనం చేసుకున్న ద్వీపకల్పం. సెప్టెంబరులో రష్యా ఈశాన్య ఖార్కివ్ ప్రాంతంలోని భూభాగం నుండి వైదొలగవలసి వచ్చిన కొద్దిసేపటికే దానిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించిన నాలుగు ఉక్రేనియన్ ప్రాంతాలలో ఖేర్సన్ ఒకటి.

# పశ్చిమ నేపాల్‌లో భూకంపం

## ఆరుగురు దుర్మరణం

ఖాట్మాండు: పశ్చిమ నేపాల్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపం సంభవించడంతో ఆరుగురు దుర్మరణం చెందారు. భూకంపం కారణంగా ఆరుగురు వ్యక్తులు మరణించగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారని నేపాల్ హెూం మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి ఫణీంద్ర పోఖరేల్ తెలిపారు. రాబోయే ఎన్నికల కోసం ప్రధాని షేర్ బహదూర్ దేవుబా ప్రచారం చేస్తున్న ప్రాంతానికి సమీపంలోని పశ్చిమ నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున రిక్టర్ స్కేలుపై 6.6 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. నేషనల్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపిన వివరాల ప్రకారం భూకంపం సంభవించిన హిమాలయ పర్వత సానువుల్లోని దోటీ జిల్లా ఖప్తాడ్ నేషనల్ పార్క్ వద్ద తెల్లవారుజామున 2:12 గంటలకు భూకంపం సంభవించింది. దీంతో అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. గాఢ నిద్రలో ఉన్న ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. బాధితులకు సహాయక సామాగ్రి, నష్టపరిహారం వెంటనే పంపిణీ చేయాలని స్థానిక పాలకవర్గాన్ని ప్రభుత్వం ఆదేశించింది. మరణించిన వారి బంధువులకు ఒక్కొక్కరికి 2లక్షల రూపాయలు పరిహారంగా అందజేస్తామని నేపాల్ హెూంమంత్రిత్వ శాఖ తెలిపింది. గాయపడిన ఆరుగురిని దోటిలోని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో హెలికాప్టర్‌లో ధంగధిలోని సెటి జోనల్ ఆసుపత్రికి తరలించినట్లు హెూం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. భూకంపం కారణంగా కనీసం 10 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వారు తెలిపారు.

నేపాల్ ఆర్మీ ప్రతినిధి నారాయణ్ సిల్వాల్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు వ్యక్తులు తప్పిపోయారు. పూర్విచౌకిలో హౌసింగ్ కూలిపోవడంతో వారు అక్కడ చిక్కుకున్నారని భావిస్తున్నారు. గల్లంతైన వారి కోసం నేపాల్ ఆర్మీ వెతుకులాట ప్రారంభించిందని తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం పశ్చిమ నేపాల్‌లో ఉన్న ప్రధాని దేవుబా సురక్షితంగా ఉన్నారు. భూకంప కేంద్రానికి దక్షిణంగా 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధంగధి జిల్లాలో ఎన్నికల ర్యాలీలు ప్రజలను కలుస్తున్నారు. ప్రధానమంత్రి క్షేమంగా ఉన్నప్పటికీ ధంగాడిలో కూడా ప్రకంపనలు వచ్చాయి. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకుని పశ్చిమనేపాల్‌లో ప్రధాని ఎన్నికల ప్రచారాన్ని మార్పు చేయనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. నవంబర్ 20న నేపాల్ ఫెడరల్ పార్లమెంట్‌తో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో గాయపడిన వారికి తక్షణమే సరైన చికిత్స అందించాలని దేవుబా అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో గాయపడిన వారికి రెస్క్యూ, రిలీఫ్ పనులు, చికిత్సను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నట్లు ప్రధానిదేవుబా చెప్పారు.



# ఆర్‌బికెల ద్వారా ధాన్యం కోనుగోలు చేయాలి : వర్మ



పిఠాపురం (చైతన్యరథం) నవంబరు 09: కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామంలో మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ పర్యటించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలకరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ గత మంగళవారం కలెక్టరేట్ ముట్టడి, అనంతరం రైతులు భాదలు అర్ధం చేసుకోవాలని వినతి పత్రం కలెక్టర్‌కి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆర్.బీ.కే కేంద్రాలు ద్వారా రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేయకుంటే రైతాంగం నష్టపోయే పరిస్టితి ఉందన్నారు. వాకతిప్ప రైతులు (గిద్దమసూరు) డీబీటీ 52 రకం వరి పంట పండించి ధాన్యం అమ్మకానికి పెట్టారని, కానీ ఆర్.బీ.కేలు కొనుగోలు చేయడం లేదన్నారు. రైస్ మిల్లర్స్‌కి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని, వాతావరనం అనుకులంచాక పోతే రైతు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుంటే, ఆర్.బీ.కేలు స్పందించకపోయినా, పెట్టుబడి దబ్బులు ఇవ్వకపోయిన, మా దృష్టికి తీసుకురావాలని రైతులకు వర్మ సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే మా పార్టీ కార్యాలయానికి (ఫోన్ : 8978869999) తెలిజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, రావు మాధవ, కుక్కల రామకృష్ణ, రైతులు జ్యోతుల ఎసుబాబు, కాశిబాబు, బత్తిన శ్రీనువాసారావు, నాగేశ్వర రావు పెనుమూడి, సురేష్ కక్కుర్తి, ముమ్మిడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నిండా ముంచిన జగన్ పరిపాలనకు అనర్హుడు

ఉంగుటూరు (చైతన్యరథం) నవంబరు 09: మండలం యెర్రమిల్లిపాడు గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జగన్ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు. ఒక్క చాన్స్ అని చెప్పి ప్రజలను నిలువునా జగన్‌రెడ్డి పాలనకు అనర్హుడని విమర్శించారు. ధాన్యం మాసూలు చేసి 15 రోజులు అయ్యి రోడ్ల వెంబడి ధాన్యం నెట్టులు వేసుకుని కొనేవాడు లేక రైతులు ఎదురుచూస్తునారని, ప్రభుత్వం కొనదు ప్రైవేటుగా మిల్లర్ల దగ్గర అమ్ముకుందామన్న వెసులుబాటు ఇవ్వని ప్రభుత్వానికి రైతులు బాధలు ఏం తెలుస్తాయన్నారు. మెట్టలో పామాయిల్ ధర పతనంతో రైతు కుదేలయ్యాడని వరి రైతులను పామాయిల్ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బోర్లకు మీటర్లు రైతుల మెడకు ఉరితాళ్ళని ఎన్నికల ముందు ఇలా మోసం చేస్తావని తెలియక నీకు ఓట్లేశారని అన్నారు. కులాలు మతాల మధ్య తన పేటియం బాచ్ ద్వారా చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకొంటున్న జగన్‌ను ఇక ఎవరూ నమ్మట్లేదు. ఎంత త్వరగా ఇంటికి పంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి విజయ్, నల్లా ఆనంద్, ఇమ్మణి గంగాధ్ధర్, కడియాల



రవిశంకర్, గొల్లగూడెం సర్పంచ్ కరప శ్రీనివాస్, గొల్లగూడెం ఎంపిటిసి గద్దె మంగేష్, కంసాలిగుంట బ్సర్పంచ్ శ్రీలత, నప్పా వీరబాబు, గంటా ఆంజనేయులు, బేర పెద్దిరాజు, దాసరి శేఖర్, రాచూరి నవీన్, మందలపు సత్యనారాయణ, మన్నే పోతురాజు, నేకూరి ఆశీర్వాదం, పత్స వంశీ, మొగల్లపు సుభాష్, గంటా గోపి, సుంకవల్లి మధు, పాతూరి నాని, చిలుకూరి రాజేష్, ఈగలపాటి సతీష్, చిలుకూరి రమేష్ చంద్రబాబు, చిలుకూరి నరేష్ చంద్రబాబు, నామాల రాజేష్, మానుకొండ పోతురాజు, తమ్మిన గోపాలకృష్ణ, తమ్మిన సత్యనారాయణ, ముమ్మడ సత్యనారాయణ, శేషం విశాక్, కొయ్యల నారాయణస్వామి, యర్రామల్లిపాడు గ్రామస్తులు మరియు ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు

రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 09: మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కే.హనుమంత్ ఆధ్వర్యంలో రాయదుర్గం మండలం కొంతనపల్లి గ్రామంలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టాటా వెంకటేశలు, సోము నాయుడు కదరంపల్లి సోము అన్న, గిరిధర్ నాయుడు, మలకాపురం తిమ్మారెడ్డి, రెడ్డిపల్లి హనుమంత, ప్రస్తుత సర్పంచ్ గింజరాంపల్లి వన్నూరు స్వామి, కొంతనపల్లె మాజీ సర్పంచ్ హనుమంత్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం, ఓబయ్య, ప్రకాష్, మల్లికార్జున హనుమంతు, ఐటీడీపీ సుగాలి కృష్ణ నాయక్, కృష్ణమూర్తి,




చిత్తయ్యా, శ్రీనివాసులు, కొల్లారప్ప, రమేష్, కొల్లారప్ప తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాశ్వత ఉద్యోగులుగా అవకాశం కల్పించాలి : భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు (చైతన్యరథం) నవంబరు 09: గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారందరికీ శాశ్వత ఉద్యోగులుగా అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చదివిరాల భూపేష్‌రెడ్డి సంయుక్తంగా తెలిపారు. బుధవారం ఆర్టిపిపిలోని చీఫ్ ఇంజనీర్‌కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరులో ఏపీపీడీసీఎల్‌లో పని చేస్తున్నటువంటి 39 కాంట్రాక్ట్ కార్మికులను జీవో 163 అమలు పరుస్తూ పదోన్నతి కల్పిస్తూ ఆర్టిపిపిలో జూనియర్ అసిస్టెంట్‌గా జేపీఏలుగా నవంబర్ 1 నుంచి శాస్వత ఉద్యోగస్తులుగా అవకాశం కల్పించడం బాధాకరమన్నారు. ఇక్కడే గత 10-15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న వారికి జీవో 163ని అమలు పరచకుండా కేవలం నెల్లూరు వారికి అమలు పరచడం సమంజసం కాదన్నారు. వెంటనే 39 మందిని తొలగించి వారి స్థానంలో కాంట్రాక్ట్ కార్మికులను తీసుకోవాలన్నారు. భూనిర్వాహితులకు మాత్రమే కాకుండా జీవో 163ని APGENCO పని చేస్తున్నాటువంటి కాంట్రాక్ట్ కార్మికులందరికి భేషరతుగా అమలుపరచాలన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆ నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు పరచకపోగా జీవో 163ని 39 మంది కార్మికులకు మాత్రమే పర్మనెంట్ చేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం కాంట్రాక్ట్ కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి. టీఎన్‌ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్. మండల తెలుగుదేశం పార్టీ బాధ్యులు మోహన్ రెడ్డి, తెలుగు నాడు యూనియన్ నాయకులు వీరారెడ్డి, పులి సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మనోహర్, రవి శేఖర్ రెడ్డి, బాబు, తిరుపాల్ రెడ్డి రాంగోపాల్ రెడ్డి. కాంట్రాక్ట్ కార్మికులు. పొన్న చంద్ర. పొన్న శివశంకర్. రాంప్రసాద్. కుమార్ రాజా. రంగా. శ్రీనివాసులు. వెంకట కృష్ణయ్య. ముని రాజా. వీరారెడ్డి. మధు రాయల్. రమేష్. పొన్నా చందన్. సురేన్ రెడ్డి. వీరేంద్ర రెడ్డి. దేనేపల్లి ఉత్తమ రెడ్డి. యోగాఆంజినేయ రెడ్డి. సుబ్బరాయుడు. నరసింహులు. మురళి. విజయ్ రెడ్డి. దేశాయి రెడ్డి. రఫీ. దాదా పీర్. మా భాష. భూ నిర్వాసితులు కాంట్రాక్ట్ కార్మికులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.



# యుద్ధానికి సిద్ధమవుదాం : చదలవాడ

● ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి




నరసరావుపేట (చైతన్యరథం) నవంబరు 09: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తిరిగి మళ్ళీ ముఖ్యమంత్రి చంద్రబాబు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు అధికార వైసీపీతో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల, రియల్ టైం స్ట్రాటజీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవిందబాబు, రియల్ టైం స్ట్రటజీ కో-ఆర్డినేటర్ గుంటుపల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. అందు కోసం గ్రామాల్లో, వార్డులో కార్యకర్తలు రోజుకు నాలుగు గంటలు కేటాయించి పని చేయాలన్నారు. సమీప భవిష్యత్తులోనే ఎన్నికలొ స్తాయన్న ఆలోచనతోనే కార్యకర్తలు ఇప్పటి నుంచే ముందడుగు వేయాలంటూ నేతలు కర్తవ్యబోధ చేశారు. నియోజకవర్గంలో టిడ్కో ఇళ్లు, ఇసుక, మద్యం, రేషన్, మట్టి మత్తు పదార్థాల కుంభకోణాలపై పోరాటం చేసేలా వ్యూహరచన చేశామని చదలవాడ వెల్లడించారు. నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైసీపీ నాయకులు, అవినీతి ముఖ్యమంత్రిని పాలదోలేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గలో అక్రమ దందాలపై పోరాటం చేస్తుంటే భయమెందుకని, ఎమ్మెల్యేతో సహా వైసీపీ నాయకులు ఎందుకు వణికిపోతున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని దోచుకుంటూ ఎమ్మెల్యే లూటీ చేస్తున్నారన్నారు. పార్టీలో నెలకొన్న లోపాలు, సమస్యలను సరి చేసుకుంటామన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసే రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. నరసరావుపేట గడ్డలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వెయ్యాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యమూ, రాజ్యాంగమూ ఖూనీ అయ్యాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. తమ ప్రభుత్వం వస్తుందనే నమ్మకం, ధైర్యం కార్యకర్తల్లో కల్పించాలని నాయకులకు పిలుపిచ్చారు. మూడేళ్ళలో మూడు రోడ్లు వేయలేని జగన్ మూడు రాజధానులు ఎలా కడతారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో మద్యం ఇసుక వ్యాపారులతో దనార్జనే దెయ్యంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం కోసం చంద్రబాబును సీఎం చేయడానికి పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్డీ డైరెక్టర్ వల్లపు నాగేశ్వరావు, నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు వెన్న బాలకోటిరెడ్డి, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పూదోట సునీల్, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పంగులూరి ఆంజనేయులు చౌదరి,రాష్ట్ర మైనార్టీ నాయకులు మన్నన్ షరీఫ్,మీరవాలి,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు,జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మేత కోటిరెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ,లీగల్ సెల్ అధ్యక్షుడు చెన్నుపాటి నాగేశ్వరరావు,లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలీ భాష,సంఘం డైరీ మాజీ డైరెక్టర్ మక్కన ఆంజనేయులు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జల్లిపల్లి శేషమ్మ,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మాబు,నాయకులు బొడ్డపాటి,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లి వెంకటేశ్వర్లు, కడియాల తాండవ కృష్ణ,అబ్బూరి శ్రీనివాసరావు,ముప్పాళ్ళ నాగేశ్వరావు, గాడిపర్తి సురేష్, చితిరాల బాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో పన్నుల భారం

● గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం



యర్రగొండపాలెం (చైతన్యరథం) నవంబరు 09: జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని నిత్యావసరాల ధరలు పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని, పన్నుల భారంతో పేదల్ని చిత్తు చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన త్రిపురాంతకం మండలం మెడపి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనను ఎండగడుతూ రూపొందించిన ప్రత్యేక కరపత్రాను పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అనేక విధాలుగా సర్వనాశమైందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు చారిత్రాత్మకమైన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి పర్యటన



మార్కాపురం (చైతన్యరథం) నవంబరు 09: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నమస్తే మార్కాపురం కార్యక్రమంలో భాగంగా 32వ వార్డులో పర్యటించి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి దూదేకుల మస్తానయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఆలంపల్లి శ్రీనివాసులు, మాజీ కౌన్సెలర్స్ సయ్యద్ గఫార్, షేక్ షేక్షవలి, చిలకపాటి చెన్నయ్య, షేక్ వలి, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాసరయ్య, దూదేకుల ఖాసీం, పాల వలి, దాసరి కోటేశ్వరరావు, షేక్ నూరుల్లా, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూజివీడులో మన ఇంటికి మన ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 09: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణం 1వ వార్డు (ఎం.ఆర్ అప్పారావు కాలనీ)లో నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికి కరపత్రాలు పంచి జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చేన్నారావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, వార్డ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మోహన్‌రావు, రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడీ సాధికార కమిటీ సెక్రటరీ సయ్యద్ నజీమా, గోపి, రెడ్డి శ్రీనివాసరావు, రామనోల్ల సురేష్, గంట శ్రీకృష్ణ, మున్నా, చామంతి వెంకటేశ్వరరావు, గంట శివ, సిద్దయ్య, ఏలూరు పార్లమెంట్ మహిళా కమిటీ సభ్యురాలు గోల్లు దుర్గాదేవి, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజి కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ (నాని), షేక్ వజీర్, రాయి రంగారావు, కండోజి, గోళ్ళ చింతలు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తట్టుకోల్ల శివ నాగరాజు, ఐటిడిపి కోఆర్డినేటర్ గాజుల రాజేష్, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, సి.రెడ్డి సత్యనారాయణ, షేక్ జిలానీ, ముళ్ళపూడి రామారావు, తురక మాణిక్యాలరావు, మరడా దుర్గారావు, తుమ్మలపల్లి అశోక్, తల్లి బోయిన సత్యనారాయణ, కాటేపల్లి సత్యనారాయణ, ముసునూరు మండల ఐటీడీపీ అధ్యక్షులు రేగుల ప్రకాష్, పందెటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● పసుపులేటి నాగరాజు పిలుపు



రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 09: జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య వంతుల్ని చేయాలని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఆయన రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అరకొర సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజల్ని మోసం చేస్తోందన్నారు. ప్రజలకు గోరంత సాయం చేసి, కొండంత చేశామని ప్రచారార్భాటం చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక నిర్ణయాల వల్ల రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయనన్ని దుర్మార్గాలు, అన్యాయలు జగన్ చేశారని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి, పాలనను అస్తవ్యస్తం చేసిన ఘనత జగన్‌కె చెందుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, కొత్త పరిశ్రమలు రావాలన్న, రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్న ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, రాయదుర్గంలో కాపు రామచంద్రారెడ్డిని గద్దె దించడానికి వార్డు కమిటీ కార్యకర్త నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనాయత్ బాషా, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్ ఖాన్, జిల్లా బిసి సెల్ నాయకులు పోరాళ్ల ధనర్జున, భజంత్రీ కృష్ణ, మాజీ కౌన్సిలర్ వై.వెంకటేశులు, నాయకుల తిప్పేస్వామి, బుదూరు తిప్పేస్వామి, సిమెంట్ శీనా, కెడిమి తిప్పేస్వామి, ఎల్లప్ప, కొండాపురం శ్రీనివాసులు, ముద్దుల నాగరాజు, ఏటూరి కుమార్, నాగరాజు నాయక్,ఘోర ఖలందర్, ఆటో వెంకటేశులు, మల్లెషి, యువత దాసరి సత్తి, బట్టి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి

పెదకూరపాడు (చైతన్యరథం) నవంబరు 09: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. బుధవారం అచ్చంపేట మండలం, కోనూరు గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ చార్జీలు ఏడు సార్లు పెంచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడంతో పాటు పప్పు,ఉప్పు,నూనె ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో పేదలు పట్టెడన్నం కడుపునిండా తినలేని పరిస్థితి దాపరించిందన్నారు. బీదప్రజలు పట్టెడన్నం కడుపునిండా



తినలేని దైన స్థితికి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని, చెత్తపై పన్ను విధించడం దారుణమని చెత్త పన్ను రద్దుచేసే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

# గుంటూరు తూర్పులో బాదుడే బాదుడు

గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 8: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయు డు పిలుపుమేరకు గుంటూరు తూర్పు నియో జకవర్గం 3వ డివిజన్ పరిధిలోని వెంకట్రామ థియేటర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజాసమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 3వడివిజన్ ప్రెసిడెంట్, కార్యవర్గం, టీడీపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, రాష్ట్ర, పార్లమెంటరీ, నగర పార్టీ నాయకులు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం మహిళా విభాగం మహిళలు, గుంటూరు తూర్పు డివిజన్ ప్రెసిడెంట్, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.





# పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి : నూకసాని



కనిగిరి (చైతన్యరథం) నవంబరు 09: వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ వ్యాఖ్యానించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలన్నారు. సభ్యత్వ కార్యక్రమం ప్రారంభమైనందున రెన్యువల్ చేయించడంతోపాటు కొత్తవారు పార్టీ సభ్యత్వం తీసుకొనేలా చర్యలు చేపట్టాలన్నారు. టీడీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల టీడీపీ కన్వీనర్లు బయ్యన్న, పేలపూడి వెంకటరత్నం, మాజీ జడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ఆర్.సాయి, నాయకులు షేక్ రియాజ్, వెంకటరెడ్డి, బొజ్జా నరసింహులు, వెంకటస్వామి, నల్లిపోగు రాజా పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి : జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) నవంబరు 09: జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో నిత్యం ఎండగట్టాలని శ్రేణులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. జగ్గంపేట టౌన్ సంబంధించి తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ... జగ్గంపేట టౌన్‌లో సభ్యత్వ నమోదు ఈనెల అఖరుకు పూర్తిచేయాలని, ఓటర్ వెరిఫికేషన్ ప్రతి ఒక్కరు చేయించుకుని ఓటుకు ఆధార్ లింక్ చేసుకోవాలని సూచించారు. జగన్‌రెడ్డి చేపట్టిన అస్థవ్యస్థమైన విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని, వైసీపీ దోపిడిపై పెద్దఎత్తున చేపట్టాలన్నారు. మూడున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో మరో 30 ఏళ్లు పాటు వెనక్కి వెళ్లిపోయిందని, రాష్ట్రాన్ని సర్వశానం చేసిన జగన్‌కు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని అన్ని విధాలుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కేటాయించాలి

● తణుకులో ఆరిమిల్లి నిరసన దీక్ష



తణుకు (చైతన్యరథం) నవంబరు 09: తణుకు పట్టణంలో అసంపూర్తిగా వున్న టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణం కోర్ట్ సెంటర్ నందు తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో మరియు నియోజకవర్గ నాయకులతో నిరసన దీక్ష నిర్వహించారు. టీడీపీ హయాంలో పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను ప్రభుత్వం కావాలనే పేదలకు కేటాయించకుండా వాటిని సర్వనాశం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముళ్ళపూడి వెంకటకృష్ణారావు, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ ,తణుకు మండల పార్టీ అధ్యక్షులు పీతాని మోహన్, అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు అనాల ఆదినారాయణ , ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ , నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాతపూడి మారుతిరావు , మాజీ మున్సిలపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు, నర్సాపురం పార్లమెంట్ ఎస్.సి సెల్ల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు , మట్టా వెంకట్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీతో జగన్ మాయాజాలం

● ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 09: జగన్మోహన్ రెడ్డి ఆయన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్లాది రూపాయలు అక్రమంగా నంపాదించుకుని దొంగలెక్కలతో ఈ.డి. కేసుల్లో జైలుకు వెళ్ళారని, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి పథకం విషయంలో కూడా తప్పుడు లెక్కలు చూపిస్తూ అంకెల గారడీతో జగన్ మరోసారి మాయాజాలం చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం 13వ డివిజన్ తోటవారి వీధిలోని వీరంకి డాంగే కుమార్ కమ్యూనిటీ హాలు ఏరియాలో బాదుడే బాదుడు కార్యక్రమము నిర్వహించారు. అనంతరం పేద మహిళలు చిర్రా కనకమ్మ మరియు కొక్కిలిగడ్డ సరస్వతిలకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.30,000 విలువ చేసే 2 తోపుడు బళ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన్‌రెడ్డి అనేక అబద్ధాలు, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, అదే విధానాన్ని ప్రభుత్వ పరంగా కూడా కొనసాగిస్తూ బడ్జెట్లో దొంగలు లెక్కలు చూపిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బడుగు బలహీన వర్గాలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా అందజేసే సబ్సిడీ రుణాలతో కూడిన పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. వాటిపై ప్రతిపక్షాలు నిలదీస్తే నెలవారి ఇచ్చే పెన్షన్లను కూడా ఆయా కులాల కార్పొరేషన్ల లెక్కల్లో ఖర్చుపెడుతున్నట్లు చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీ, కాపు కార్పొరేషన్ కార్యాలయాలు లబ్దిదారులతో కళకళలాడేవని, ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో వాటికి తాళాలు వేశారన్నారు. పేరుకు మాత్రమే కార్పొరేషన్ల పేరుతో తన వారికి పదవులు కేటాయించారు గాని, ఆయా కార్పొరేషన్లుకు నిధులు, విధులు లేకుండా చేశారన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా నిధులు లేక, చేయడానికి పనులు లేక కేవలం విజిటింగ్ కార్డులకు, కార్లపై నేమ్ బోర్డులకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. గతంలో ఉపాధిలేని యువతకు కార్పొరేషన్ల ద్వారా లోన్లు ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తే జగన్ ప్రభుత్వంలో యువతను గంజాయికి బానిసలను చేస్తున్నారన్నారు.

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తోటవారి వీధిలో ఎమ్మెల్యే గద్దె ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చలసాని జగదీష్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, పేరేపి ఈశ్వర్, కొర్రపాటి శ్రీను, నూతి శ్రీను, వి.శ్రీను, నాగూరు, చిట్టా నిర్మల, శొంఠి సాయి లక్ష్మి, నర్రా కిషోర్, కర్నా కోటేశ్వరరావు, గుళ్ళపల్లి శంకర్, బావిరాజు నాని, యల్లబాబు, ఋషి తదితరులు పాల్గొన్నారు.

# బ్లేడ్, గంజాయి బ్యాచ్ అరాచకం సృష్టిస్తున్నా చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు : దేవినేని ఉమా



మైలవరం (చైతన్యరథం) నవంబరు 09: జక్కంపూడి కాలనీని బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల చేతిలో పెట్టి ఉన్నతాధికారులైన కమిషనర్, కలెక్టర్లు చోద్యం చూస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆత్మీయ సమావేశంలో భాగంగా 20వ రోజు జక్కంపూడి కాలనీలోని బ్లాకులలో నివాసముంటున్న వారితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జక్కంపూడి కాలనీ వాసులు నీటికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని, డ్రైయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, అపరిశుభ్రంతో కాలనీలో పందులు, కుక్కలు, దోమలతో ప్రజలు అనేక అవస్థలు పడుతుంటే బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలు మరింత దారుణంగా తయ్యారైందన్నారు. చీకటి పడితేప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఒక భయానక వాతావరణంలో కాలనీ వాసులు బతుకుతున్నారని, ఇప్పటికే విషయంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదన్నారు. గంజాయి బ్యాచ్ విన్యాసాలు ఎమ్మెల్యే వసంతకు కనపడటం లేదా? ఏళ్ల తరబడి నానా బాధలు పడుతున్నా ఎవరికీ పట్టడం లేదన్నారు. రోజులుగా సమస్యలను వారి దృష్టికి తీసుకువెళుతున్నా... అధికారులుగానీ, ప్రభుత్వంగానీ స్పందించడం లేదన్నారు. తెదేపా హయాంలో నిరుపేదల కోసం నిర్మించే టిడ్కో ఇళ్లను ఇస్తే టీడీపీకే మంచి పేరు వస్తుందన్న అక్కసుతో వాటిని నాశనం చేయడమే లక్ష్యంగా వైసీపీ సర్కార్ పనిచేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జువ్వా రామకృష్ణ, స్థానికులు షేక్ రషీద, పట్ల నాగమణి, పెద్దపూడి శంకర్రావు, కట్టా వెంకట రమణ, హసీనా, గౌరి, అజయ్, జక్కంపూడి తెదేపా నేతలు గద్దల శివాజీ, అన్నం హనుమంతరావు, బోయిన సుబ్రహ్మణ్యం, పోలుదాసు వెంకట రమణ, షేక్ వలీ, దాసరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కాపు మంత్రులు దద్దమ్మలు : హరిప్రసాద్



కడప (చైతన్యరథం) నవంబరు 09: జగన్మోహన్ రెడ్డికి భజన చేస్తూ కాపులకు అన్యాయం చేస్తున్న మంత్రులు ఉట్టి దద్దమ్మలని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్ జిల్లా కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం నగరంలోని హరి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఈ డబ్ల్యూ ఎస్‌పై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబులను తిట్టడం మానుకొని రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా జగన్‌పై ఒత్తిడి తీసుకొచ్చి కాపులపై మీకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఈ బీసీ కింద 5% కాపుల రిజర్వేషన్ కోసం ఆనాడు జీవోను తీసుకొచ్చి కేంద్రానికి పంపారని అయితే ఎలక్షన్ కోడ్ రావడంతో నిలిచిపోయిందన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ జీఓను అమలుపరచకుండా కాపుల ఓట్లు దండుకుని మోసం చేశారనీ విమర్శించారు. కాపులకు ఏదైనా మేలు జరిగిందంటే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని అని చెప్పారు. ఇప్పటికైనా మంత్రులు బుద్ధి తెచ్చుకుని కాపులకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టాలని లేకపోతే కాపు జాతి మిమ్మల్ని క్షమించదని రానున్న ఎన్నికల్లో తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గంధం మోహన్, సత్య సాయి బాబా, చిట్టెం రామచంద్రయ్య, సుబ్బరామయ్య, సుబ్బరాయుడు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగరానికి అనిల్ చేసింది నిల్



నెల్లూరు (చైతన్యరథం) నవంబరు 09: నెల్లూరు సిటీ టిక్కెట్ రాదని గ్రహించిన అనీల్.. మూడు నియోజకవర్గాల్లో తిరిగి.. మళ్లీ నెల్లూరుకు వచ్చాడని టీడీపీ సిటీ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గ్రహించి.. చెత్త పన్ను తగ్గిస్తానని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. గత రెండేళ్లుగా చెత్తమీద పన్ను వెయ్యొద్దని తాము పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. నెల్లూరులోని మినిబైపాస్ రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు... చెత్త పన్ను తగ్గిస్తామని అనీల్ కుమార్ చెప్పాడని.. రెండేళ్ల నుంచి కడుతున్న పన్నులను వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే.. అవన్ని అనీల్‌కు పట్టలేదన్నారు. సిటీ టిక్కెట్ రాదనే అనుమానంతో వేరే నియోజవకర్గాల్లో తిరిగాడని, అక్కడ వాళ్లు తరిమేసరికి మళ్లీ సిటీకి వచ్చాడని ఎద్దేవా చేశారు. ప్రజల మీద అనీల్‌కు ప్రేమంటే.. ఎన్టీయార్ ఇళ్లను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల కోసం

**● టీడీపీ సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి ధ్వజం**

లబ్దిదారులు కట్టిన డబ్బులను ప్రభుత్వం వాడుకుంటోందని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే... వైసీపీ ప్రభుత్వంలో లారీ ఇసుక వేల రూపాయలు పలుకుతోందన్నారు. ఇసుకను అమ్ముకున్న అనీల్‌కు ఆ విషయం తెలీదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ ధర పది రెట్లు పెరిగిందిన్నారు. అనీల్‌కు పేదలంటే అంత మమకారం ఉంటే భారతి సిమెంట్ ధరను కూడా అనీల్ తగ్గించాలన్నారు. అనీల్ నెల్లూరు నగరానికి చేసింది నిల్ అంటూ ధ్వజమెత్తారు. వాలంటీర్లను వెంట పెట్టుకుని పాదయాత్ర చేస్తున్న అనీల్‌కు.. నగర ప్రజల సమస్యలు కనిపించలేదా అని ప్రశ్నించారు.

**బార్ మూసెయ్యకపోతే ఆందోళన..**

నిత్యం ప్రమాదాలకు కేరాఫ్‌గా మారిన సింహపురి హాస్పటల్ జంక్షన్ వద్ద ఉన్న బార్‌ను మూసెయ్యకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కోటంరెడ్డి హెచ్చరించారు.. ప్రజల ప్రాణాలు పోతుంటే.. అనీల్ తన స్నేహితుడితో కలిసి జంక్షన్ వద్ద బార్ ఏర్పాటు చేయించడాని ధ్వజమెత్తారు.. దాంతో పాటు సాయిబాబా ఆలయం వద్ద ఉన్న వైన్ షాపును కూడా మూసెయ్యలన్నారు. పిట్టి సత్యనాగేశ్వర రావు, మామిడాల మధు, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, ప్రశాంత్, కువ్వారపు బాలాజీ, జాఫర్ షరీఫ్, జహీర్, పుట్టా అజయ్ రెడ్డి, వినుకుల సుధాకర్ రాజు పాల్గొన్నారు

# నిర్విరామంగా జగ్గయ్యపేటలో 110వ రోజు అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట (చైతన్యరథం) నవంబరు 09: తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్‌కి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 110వ రోజు కొనసాగింది. నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు, ఈ రోజు అన్న క్యాంటీన్లో 666 మందికి కడుపునిండా భోజనం చేశారు. బుధవారం పతకమూడి నిహార్ (యూఎస్ఏ) 7వ పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లి తండ్రులు హనుమంతరావు, అలకనందేవి, తాతయ్య, అమ్మమ్మ వడ్లమూడి వెంకటేశ్వరరావు, దుర్గలు అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు,ఎలమంచిలి రాఘవ, గద్దం హుసేన్, చెరుకూరి రాజేశ్వరరావు, పద్మనాభుని కుటుంబరావు, మైనేని రాధ క్రిష్ణ,కనూరి కిషోర్, గట్టిడి ప్రసాద్, రావూరి శ్రీను, మార్షల్ స్టాలిన్, అచ్యుతూ రామయ్య, పతకమూడి కృష్ణయ్య, పతకమూడి నాగేశ్వరరావు, పీ పీ రాజా, కే కోటేశ్వరరావు, లోకేష్ నాయుడు, చవా వాసు, పీ రంగారావు, ఎన్ ఎన్ రావు, పీవీ మూర్తి, ఏం హెచ్ చారి, ఎస్వి రావు, బాలాజి సింగ్, కృష్ణారావు, పాలవరపు క్రిష్ణ, కేళి నాగేశ్వరరావు, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, కుంచపర్తినాగేశ్వరరావు, తాండవ కృష్ణ, గుంజ నర్సయ్య, గుంజ ఏడుకొండలు, చెరుకూరి వెంకటేశ్వర్లు చిన్నాఅబ్బాయ్,మరేపల్లి శౌరి, మదినేని పవన్, కొర్రకుటి సైదులు, చెరుకూరి నాగరాజు,కంచేటి గోపీ, షేక్ ఇంతియాజ్, ఉమ్మర్, పితాని హరినాథ్, బండారు కిరణ్, కంభంపాటి మోహన్, గంగావరపు పుల్లయ్య, కుంటేగోర్ల లక్ష్మణ్,గంజీ కొండ, సర్వేపల్లి శ్రీను, పూర్ణ,వేట వెంకయ్య, గంగదరి డేవిడ్, పతకముడి రామచంద్ర రావు,మరియు స్టాఫ్ మహంకాళి సుధాకర్, షేక్ నాగుల్ మీరా, బాల, శేఖర్, పూర్ణ, శ్రీకాకుళం హరీ, బొడ్డు కోటయ్య, మీరా పాల్గొన్నారు.

# ప్రభుత్వ అరాచకాలను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలి

**● శ్రేణులకు టిడిపి నేతల పిలుపు**

ఒంగోలు (చైతన్యరథం) నవంబరు 09: వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాల సమాచారంను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆర్‌టీఎస్ దోహదం చేస్తుందని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. కనిగిరిలో నిర్వహించిన టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జగన్ అరాచక పాలనపై వారు నిప్పులు చెరిగారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ నందు కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి నూకసాని బాలాజీ, దామచర్ల జనార్ధన్ ముఖ్య అతిథులుగా హాజరై వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి లేని బిడ్డ కదా అని ఒక్కసారి అని బటన్ నొక్కితే ఆ నొక్కడంను ప్రజలపై సీఎం జగన్ చూపిస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అప్పులు పాలు చేశారని, నమ్మి పదవి ఇస్తే మొట్ట మొదటిగా కూల్చివేతతో మొదలు పెట్టి కూల్చడమే ధ్యేయంగా పని చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పరిపరిపాలన సాగుతోందని, ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. కానీ వాటికి జగన్ పాలనలో ఒక్క పైసా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ పిలుపు ఇచ్చిన దానిని సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రంలోనే కనిగిరి అన్ని విధాలా ముందంజలో ఉందని కితాబిచ్చారు. ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ



శ్రేణులు కనిగిరి నియోజకవర్గంలో దూసుకువెళ్తోందని, భవిష్యత్తు మనదే నని, కష్టపడేతత్వం ఉన్న చంద్రబాబు, ఉగ్రను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం త్రిముఖ దుర్గాదేవి కొలువై ఉన్న భైరవకొనకు భారీ కాన్వాయ్‌తో టీడీపీ శ్రేణులు తరలివెళ్లి పూజలు చేశారు.



# పార్టీ శ్రేణులతో పాశిం సునీల్‌కుమార్ సమీక్షా సమావేశం

గూడూరు పట్టణం (చైతన్యరథం) నవంబరు 09: గూడూరు రూరల్ మండలం విందూరు గ్రామంలో సభ్యత్వ నమోదు,బాదుడే బాదుడు కార్యక్రమం, పార్టీ కార్యక్రమాలపై గ్రామ నాయకులుతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాశిం సునీల్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున్ రెడ్డి, పట్టాభి రెడ్డి, పెంచలరెడ్డి, కృష్ణా రెడ్డి, అమరేంద్ర, కార్తీక్ రెడ్డి, కృష్ణ, గోపాల్ నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా ఉండాలి : గొల్లపల్లి



సఖినేటిపల్లి (చైతన్యరథం) నవంబరు 09: వైస్సార్సీపీ పాలనలో రాష్ట్ర ప్రజలంతా కష్టాల్లో ఉన్నారని కార్యకర్తలు వారికి అండగా ఉండాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. అంతర్వేదిపాలెం నల్లి రాజబాబు ఇంటి వద్ద గ్రామశాఖ అద్యక్షులు కవురు శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్సీపీ అస్తవ్యస్త పరిపాలనతో ప్రజా జీవితాలు సర్వనాశనం అయిపోయాయి అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసారని, నిత్యవసర వస్తువుల ధరలను దారుణంగా పెంచేసారని, కార్మిక కుటుంబాలకు రోజు వారీ పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని, రాష్ట్రంలో పేద ప్రజలు కనీసం రెండు పూటలా భోజనం చేసే పరిస్థితిలో లేరని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, రాక్షస పాలన నడుస్తుందని, ప్రశ్నించిన వారిపై కక్ష సాధిస్తున్నారని, ప్రజలు సహనంతో ఉన్నారని ఏదో సమయంలో ప్రజలు ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని రేపు రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపించకపోతే రాష్ట్రంలో సామాన్య ప్రజలు జీవించే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో గెద్దం సువర్ణరాజు, ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, వీరా కర్నుడు, అంతర్వేది పాలెం పుల్లయ్య, పితాని సూరిబాబుమరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# రజక మహాధర్నాకు కొల్లు రవీంద్ర సంఘీభావం



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 09: విజయవాడల ధర్నాచౌక్‌లో అఖిల భారత రజక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న రజక మహాధర్నా ప్రాంగణానికి వెళ్లి నిరసనకు మాజీ మంత్రి కొల్లురవీంద్ర సంఘీభావం తెలిపారు. ఏప్పటి నుంచో రజకల్ని ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్ ఉందని, ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు : నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు (చైతన్యరథం) నవంబరు 09: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి నాయకులపై పెట్టిన వైకాపా అధికార పక్షం నాయకుల అక్రమ కేసుల వల్ల టిడిపి శ్రేణులు భయపడేది లేదని దీటుగా ఎదుర్కొని పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. అధికార పక్షం నాయకులు బనాయించిన అక్రమ కేసుల వల్ల జైలు పాలైన టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా క్షేమంగా బయటికి రావాలని సుబ్బిరెడ్డి కొట్టాలలోని చౌడేశ్వరి దేవి అమ్మవారికి 101 టెంకాయలు ఆయన సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఇన్‌చార్జ్ ప్రవీణ్ రెడ్డి ఇంటిపై వైసిపి నాయకులు దాడి చేయడమే కాకుండా తిరిగి ప్రవీణ్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని విమర్శించారు. టిడిపి మహిళా నేత భోగాల లక్ష్మీనారాయణమ్మ పొదుపు సంఘాల మహిళల డబ్బులు కాజేసిందని మహిళలు ఆరోపించిన నేపథ్యంలో జరిగిన సంఘటనలలో తిరిగి ప్రవీణ్ రెడ్డిపై కేసులు బనాయించడం దారుణమన్నారు. అంతేకాకుండా ప్రవీణ్‌కు బెయిల్ రాకుండా వైకాపా నాయకులు అడ్డుపడడం సమంజసం కాదన్నారు. ప్రొద్దుటూరు చరిత్రలో మహిళలపై అత్యాయత్నం కేసు బలాయించడం ఇదే మొదటిసారి కావచ్చు అన్నారు. ఈ కేసుల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా క్షేమంగా బయటకు వచ్చేలా దీవించాలని స్థానిక చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆయన 101 టెంకాయలు సమర్పించి వేడుకున్నారు.. ఇటీవల టిడిపి నాయకులపై జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని వైకాపా నాయకులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి తెలుగు యువత పార్లమెంటు కార్యదర్శి ఎమ్మనూరు ఆంజనేయులు ప్రొద్దుటూరు పార్లమెంటు కార్యదర్శి పల్లా సాయిరాం సోషల్ మీడియా ప్రొద్దుటూరు ఇంచార్జ్ శంషుద్దీన్, మసీద్, మాబు, శేషారెడ్డి, రవి, ఫారుక్, బొజ్జ వారి పల్లి ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలో బీసీలకు తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది



- గుంటూరులో బిసి సెల్ కార్యవర్గ సమావేశం

గుంటూరు (చైతన్యరథం) నవంబరు 09: టీడీపీ ఆవిర్భావం నుంచే బీసీలకు తగిన గుర్తింపు వచ్చిందని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీదేనని గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడుల డేగల ప్రభాకర్ వ్యాఖ్యానించారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన.. జిల్లా బిసి సెల్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా బిసి విభాగం పరిశీలకులు అడకా శ్రీనివాసరావు హాజరైయ్యారు. తెలుగుదేశం పార్టీకి బిసిలు వెన్నెముకలాంటి వారని, వైసిపి ప్రభుత్వం బిసిల ద్రోహి అని, రాష్ట్రంలో అనేక చోట్ల బీసీ నేతల హత్యలు, దౌర్జన్యాలు శృతి మించిపోతున్నాయన్నారు. బీసీలందరు సమిష్టిగా కృషి చేసి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి, చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.

**జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ...**

జిల్లాలోని బిసి సంక్షేమ హాస్టళ్లు సంక్షోభానికి చిరునామాగా మారిపోయాయి. శిధిల భవనాలు, ప్రమాదకరంగా పైకప్పు, పాడైన మరుగుదొడ్లు, తలుపులు, కిటికీలు లేని గదులతో సంక్షేమ వసతి గృహాలు అధ్వాన్నంగా మారిపోయాయి. ప్రభుత్వం వసతి గృహాలను పట్టించుకోకుండా గాలికి వదిలేసింది. దీనివలన జిల్లాలోని పలు ప్రాంతాలలో వసతి గృహాలు శిధిలమైపోయాయి. చాలీచాలని వసతులతో విద్యార్థులు తమ భవిష్యత్తును వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు వంటి కనీస వసతులు కూడా లేని దీనస్థితిలో బిసి విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా వసతి గృహాలను కూడా బాగుచేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే నిర్మాణంలో వున్న, నిర్మాణం పూర్తయి అందుబాటులో వున్న బిసి భవనాలకే బకాయిలు చెల్లించలేక చేతులెత్తేసిన ప్రభుత్వం... ఇంక వసతి గృహాల ఆధునికీకరణ సాధ్యపడుతుందా అని ప్రశ్నించారు.

**జిల్లా బిసి విభాగం పరిశీలకులు అడకా శ్రీనివాసరావు మాట్లాడుతూ**

ప్రతి నియోజకవర్గములో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బిసి విభాగంలో వున్నవారు ఒక ప్రణాళిక వేసుకొని ఆ నియోజకవర్గములో వున్న బిసిల సమస్యలపై జిల్లా బిసి నాయకత్వ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేవిధంగా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుకా వీరాంజనేయులు, తుమ్మేటి మురళి, చాగంటి పూర్ణచంద్రరావు, గిరి గణేష్, కారంపూడి అంకమ్మరావు, మాదాల చిన్నకొండలరావు, వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాసరావు, రాచకొండ లక్ష్మయ్య, నల్లబోయిన నాగేశ్వరరావు, ఆరుద్ర సదాశివరావు, ఢిల్లీ రామారావు, వేల్పుల అంకారావు, ఒగిబోయిన శివన్నారాయణ, మునగ గణపతి, కొల్లిపర శ్రీనివాసరావు, బంధనాధం సతీష్, సంగవరపు చంద్రశేఖర్, చికుల వెంకటేశ్వరరావు, గుడికి సాంబయ్య, రాయపూడి శ్రీనివాసరావు, బత్తుల నాగరత్నం, సూరె శ్రీనివాసరావు, ఈగ వీరయ్య, నీలాల కృష్ణారావు, యలవర్తి పాపచర్యలు తదితరులు పాల్గొన్నారు

## గన్నవరంలో బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో ఆర్‌టీఎస్ ట్రైనింగ్



గన్నవరం (చైతన్యరథం) నవంబరు 09: అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచనలతో పార్టీ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంట్ గన్నవరం నియోజకవర్గంలో ఆర్‌టీఎస్ (రియల్ టైం స్ట్రాటజీ) ట్రైనింగ్ కార్యక్రమం బచ్చుల అర్జునుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్లుగా తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనకమేడల వీరా, మచిలీపట్నం పార్లమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, మచిలీపట్నం పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు ప్రవీణ్ ఉప్పలపాటి వ్యవహరించారు. గన్నవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు, మచిలీపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వి.హరిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు పార్లమెంట్ కమిటీ సభ్యులు, నాలుగు మండలాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ అండ్ కో



- ప్రభుత్వంపై మండిపడ్డ బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం) నవంబరు 09: వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశమైందని, సీఎం నుంచి కింద స్థాయి చోటా నాయకులంతా రాష్ట్రాన్ని దోచేస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విజయవాడలోని వంబెకాలనికి చెందిన హిందూ స్మశానవాటికలో మృతదేహాలు ఖననం చేయడానికి షెడ్డు కూడా వేయలేని వైసీపీ ఎమ్మెల్యే మల్లాదివిష్ణు టీడీపీపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో నిత్యావసరాల ధరలు పెరగడమే తప్ప తగ్గడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్, విద్యుత్, ఆర్టీసీ బస్ ఛార్జీలు, బియ్యం,కూరగాయలు, నిత్యావసరాల ధరలు పెంచి రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. వైసీపీ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, కార్పొరేటర్ కంచి దుర్గ, ప్రధాన కార్యదర్శి బేవర సూరి, సెంట్రల్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కంచి ధన శేఖర్, తెలుగు మహిళా పార్లమెంట్ అధికార ప్రతినిధి మైనంపాటి సుబ్బలక్ష్మి, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు నాగుల్ మీరా, సీనియర్ నాయకులు ధర్మాన రాము, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మామిడి సత్యం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బెజవాడ తిరుపతి, మైనార్టీ సెల్ సెంట్రల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా, సెంట్రల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు బిరుదు పార్థు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి దిగిపోతేనే రాష్ట్రం బాగుపడేది: బొబ్బిలి చిరంజీవులు



- పార్వతీపురంలో బాదుడే బాదుడు

పార్వతీపురం (చైతన్యరథం) నవంబరు 09: జగన్‌రెడ్డి అధికారం నుంచి దిగిపోతేనే రాష్ట్రం అన్ని విధాలుగా బాగుపడుతుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొబ్బిలి చిరంజీవులు వ్యాఖ్యానించారు. బుధవారం సీతానగరం మండలం అప్పయ్యపేట గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అరాచకా విధానాలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. మూడున్నర సంవత్సరాల్లో ప్రజలపై ప్రభుత్వం వేసిన పెను భారాలు, మోసాలను వివరించారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన రాబోయే రోజుల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులతో పాటు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, మరియు సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి, చంద్రమౌళి, బుడితి శ్రీనివాస్, సాల హరిగోపాలరావు, సబ్బాన శ్రీనివాసరావు, సత్యము, గోపాల్, గరికియ్య, పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి, గుంపస్వామి, నాగభూషణ, జగన్నాధం, వెంకటనాయుడు, శ్రీరాములునాయుడు, రామినాయుడు, జగన్నాథం శంకరరావు మాస్టర్, దాసరి సింహాచలం, యోగేశ్వరరావు, వెంకటనాయుడు, శ్రీరాములునాయుడు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో మండల కన్వీనర్ల ఎంపిక



అనంతపురం (చైతన్యరథం) నవంబరు: అనంతపురం పట్టణంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణదుర్గం మండల కన్వీనర్ల ఎంపిక సమావేశం నేతలు నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ ఇన్‌చార్జి ఎన్. అమర్నాథ్‌రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు బిటి నాయుడు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమామహేశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నాయకుల నుండి పరిశీలకులు వారి అభిప్రాయాల సేకరించారు.

## ఓటర్ వెరిఫికేషన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- శ్రేణులకు శావల దేవదత్ పిలుపు



తిరువూరు (చైతన్యరథం) నవంబరు 09: ఓటర్ వెరిఫికేషన్ ఓట్లు మార్పులు, చేర్పుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వాలంటీర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ పేర్కొన్నారు. బుధవారం పుట్రేల శివారు జానలగడ్డలో గ్రామ నాయకులతో, బూత్ కన్వీనర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కవులూరి రాజా, దొడ్డ కృష్ణ రెడ్డి, గణపతి రెడ్డి, బొడ్డు మారేశ్వరరావు, రెడ్డీ శివయ్య, దార్ల హరీష్, పొదిలి జమలయ్య, చొప్పరపు సుబ్బారావు, రాసురి వెంకటేశ్వరరావు, బొందల వెంకటేశ్వరరావు, ఉమ్మడి నాగేశ్వరరావు, అర్ల సత్యం, మర్శ కట్ల మోహన్ రావు (చిన్ని), పిల్లి నాగేశ్వరరావు, పిల్లి పాపరావు, పిల్లి మరేశ్వరరావు, పిల్లి కృష్ణమూర్తి, రెడ్డి చంటి, నీలపాల కోటేశ్వరరావు, ఓగిరాల లక్ష్మీనారాయణ, చిటి గోపి, మర్శకట్ల తిరుపతి, మర్శకట్ల మారెస్వరరావు, నీలపాల మారేశ్వరరావు, రాసూరి చెన్నరావు, రాసురి వెంకన్న, రాసూరి గోపి తదితరులు పాల్గొన్నారు.


సైకో ప్రభుత్వం పోతుంది...
సైకిల్ ప్రభుత్వం వస్తుంది..
JCB


తమకు ఇంత కుల పిచ్చి
ఏమిటె జగన్ రెడ్డీ?
AP
POLICE
డీఎస్పీలుగా పోస్టింగ్ పొందిన 30 మందిలో
11 మంది జగన్ సామాజికవర్గం వాళ్ళు
ఖాకీల్లో
'సొంత' కులం
డీఎస్పీ పోస్టింగుల్లో జగన్ కులానికే ప్రాధాన్యం
29 సబ్‌డివిజన్లలో 12 మంది ఒకే కులం అధికారులు
డీఎస్పీల బదిలీల్లో
ఒక వర్గానికే పెద్దపీట
30 మందిలో 11 మందిది ఒకే సామాజిక వర్గం
కీలక పోస్టింగులు పొందిన
9 మంది డీఎస్పీల్లో 4గురు
జగన్ సామాజికవర్గం వాళ్ళు
37 మందిలో ముగ్గురుంటేనే
ఢిల్లీకెళ్ళి 35 మంది అంటూ
యాగీ చేసావు.
ఇప్పుడు ఇదేం పని?
ఏందీ అబద్ధపు బతుకు?